## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థుల మృతి

**బోడుప్పల్, జూన్ 30 (ప్రభాతవార్త) :**
రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మరణించిన సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. బోడుప్పల్‌లో నివసించే విద్యార్థులు భూమా సాయి, అనితలు స్థానికంగా ఉన్న ఒక ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ చదువుతున్నారు. శుక్ర వారం మధ్యాహ్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రతాప్ సింగారం డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద ఎదురుగా వస్తున్న ఉప్పల్ డిపోకు చెందిన ఆర్టీసి బస్సును వీరు ప్రయాణిస్తున్న బైక్ ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్ర గాయాలైన ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు చేపట్టాలి

**-మంత్రి మల్లారెడ్డి -కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం**
**-పాల్గొన్న జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న కలెక్టర్ అమోయ్‌కుమార్, అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి,సంబంధిత అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 30, ప్రభాతవార్త**
ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని, మేడ్చల్ నియోజక వర్గంలో అభివృద్ధి పనులు పెండింగ్‌లో పెట్టకుండ వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ అమోయ్‌కుమార్, అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, డిఆర్‌ఓ లింగ్యానాయక్,కీసర ఆర్డీఓ రవితో పాటు జిల్లా స్థాయి అధికారులతో మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై మంత్రి మల్లారెడ్డి సమీక్షా సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పలు అభివృద్ధి, పంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చూడాలన్నారు. నియోజకవర్గంలో పనులు పెండింగ్ ఉండకుండ స్వత్వరగ పనులు పూర్తి చేయాలన్నారు. ఘట్‌కేసర్‌లో ఆర్‌ఓబిని వెంటనే పూర్తి చేయాలని,పనులు వేగవంతంగ జరిగేలా చూడాలని అధికారులను ఆయన ఆదేశించారు. అర్హులైన లబ్దిదారులకు ఇళ్ల స్థలాలను, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను త్వరితగతిన అందించే విధంగ కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని మంత్రి సూచించారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హులైన వారికి స్థలాలు, నిర్మాణాలు పూర్తి అయిన వాటిలో డబుల్‌బెడ్‌రూమ్‌లను అర్హులకు కేటాయించి ప్రారంబోత్సవానికి చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగ రెండవ విడత దళితబంధుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగ అన్ని పనులను పూర్తి చేయాలని, నిధుల కొరత లేనందున పనులు చేపట్టాలన్నారు. నియోజవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకవచ్చి అభివృద్ధి పనులు చేపట్టటానికి కృషి చేస్తున్నట్లు మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి నిత్యం కృషి చేస్తున్నామని, నియోజకవర్గ వ్యాప్తంగ అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు, ఇళ్ల స్థలాలకు సంబంధించి జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హుల జాబితాను తయారు చేశారని, ఆ జాబితా సైతం అందజేస్తామని మంత్రికి వివరించారు. ఘట్‌కేసర్ ఆర్‌ఓబి పనులు వేగవంతం చేయటానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజాప్రతినిధులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకోగ వాటిని అప్పటికపుడు పరిష్కరించే దిశగ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, డిఆర్‌ఓ లింగ్యానాయక్, కీసర ఆర్డీఓ రవి, ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ఇచ్చిన ఆస్తి పోడు భూముల పట్టాలు

**-అదిరిస్తే..బెదిరిస్తే పారిపోనవసరం లేదు..దర్జాగా సాగు చేసుకోవాలి**
**-పోడు భూముల పట్టాలు పొందిన వారికి త్వరలో రైతు బంధు**
**-విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



పోడు భూముల పట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రి సబితారెడ్డి

**వికారాబాద్,జూన్ 30, ప్రభాతవార్త:**
గిరిజనులకు కేసీఆర్ ఇచ్చిన ఆస్తి పోడు భూముల పట్టాలు అని, ఈ పట్టాల పంపిణీతో గిరిజన పక్షపాతిగా కేసీఆర్ చరిత్రలో నిలుస్తారని విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పోడు భూముల లబ్దిదారులకు పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యతిథిగా హాజరై ప్రసంగించారు. వికారాబాద్ జిల్లాలో 436 మంది లబ్దిదారులకు 553 ఎకరాల భూమిపై హక్కులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇదివరకు పోడు భూముల్లో రైతులు సాగు చేస్తుండటే, సంబంధిత అధికారులు వచ్చి అదిరిస్తే.. బెదిరి పోయే వారని, ప్రభుత్వం ఇస్తున్న పోడు పట్టాలతో ధర్జాగా సాగు చేసుకోవచ్చని అన్నారు. గిరిజన జాతి చరిత్రలో పోడు పట్టాల పంపిణీలో కేసీఆర్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించే సందర్భమని, రాష్ట్ర వ్యాప్తంగా 1.51 లక్షల మంది ఏకకాలంలో 4 లక్షల ఎకరాలకు భూ యజమా ులు కాబోతున్నారన్నారని గుర్తు చేశారు. గిరిజన పక్ష పాతిగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలుస్తారని అన్నారు. అనేక సమీక్షలు చేసి,అనేక మందితో చర్చించి పోడు భూముల పట్టాల నిర్ణయంతో శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. అడవులను సైతం కాపాడుతూ చరిత్రలో నిలిచిపోయే విధంగా సీఎం కేసీఆర్ పోడు రైతులకు పట్టాలు ఇస్తున్నారన్నారు. 500 జనాభా ఉన్న 3 వేల పై చిలుకు తాండలను గ్రామ పంచాయతీలుగా మార్చటంతో ఆయా గ్రామాల్లో వారే సర్పంచ్‌లు గా గిరిజనులు ఎన్నిక కాబడి ఎంతో అభివృద్ధి సాధించారని సంతృప్తి వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లాలోని తండాలలో కనీస సౌకర్యాల కల్పనకు రూ.15 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని గుర్తు చేశారు. 100 యూనిట్ల లోపు విద్యుత్ వాడే గిరిజనులకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తుందని అన్నారు. వికారాబాద్ జిల్లాలో 7 వేల ఇళ్లకు 100 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. సేవాలాల్ మహరాజ్ జయంతి, వర్ధంతి లను అధికారికంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని, బంజారాల పేరు మీద ఉన్న హైదరాబాద్ లోని బంజారాహిల్స్ లోనే బంజారా భవన్ నిర్మించేలా సీఎం కేసీఆర్ చేసిన తీసుకున్న నిర్ణయాలు అమోఘమైనవని అన్నారు. రూ.2 కోట్లతో వికారాబాద్ జిల్లాలోని 4 నియోజకవర్గ లలో బంజారా భవన్ లు నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఎస్టీ గురుకులాలు ఏర్పాటు చేసి ఒక్కో విద్యార్థిపై రూ. 1.25 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రూ.20 లక్షల ఓవర్సీస్ స్కాలర్ షిప్‌లు అందిస్తూ విద్యార్థుల విదేశీ విద్య కలను కేసీఆర్ సాకారం చేస్తున్నారన్నారు. ఎస్టీలకు రిజర్వేషన్ కోసం ప్రధాని మోడీని కేసీఆర్ అడుగుతున్న స్పందించకపోవడంతో, 10 శాతం రిజర్వేషన్లు గిరిజనులకు తెలంగాణలో ముఖ్యమంత్రి ఇచ్చారన్నారు. విద్యాలయాల్లో సీట్లతో పాటు, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారన్నారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా మూడు శాఖల అధికారుల సమన్వయంతో పక్కాగా యాజమాన్య హక్కులు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ పి.సునీతారెడ్డి, ఎమ్మెల్సీ సురభివాణీదేవి, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ మెతుకు ఆనంద్, కొప్పుల మహేష్‌రెడ్డి, పైలట్ రోహిత్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, జడ్పీ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్, ఆయా మండలాల జడ్పీటీసీలు. ఎంపీపీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**- మంత్రి మల్లారెడ్డి**
**-10లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన వైనం**



శామీర్‌పేట మండల కార్యాలయం అంబేద్కర్ విగ్రహం వద్ద భవన నిర్మాణంకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు

**శామీర్‌పేట, జూన్ 30, ప్రభాతవార్త**
శామీర్‌పేట మండల కార్యాలయ భవన సముదాయం వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గల ఖాళీ స్థలంలో అంబేద్కర్ భవన నిర్మాణం కోసం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి శంకుస్థాపన చేశారు. దీనికి ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రి మల్లారెడ్డి పూలమాల వేశారు. శుక్రవారం ఉదయం శామీర్‌పేట మండల పరిషత్,తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ భవన నిర్మాణంకు 10లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ భవనాన్ని అద్భుతంగ నాణ్యతగ నిర్మించాలన్నారు. తాను 10లక్షల రూపాయలు నిధులు మంజూరు ఇచ్చినట్లు, మిగతా ఎన్ని రూపాయలు (నిధులు) ఖర్చు అయినా అంబేద్కర్ భవనాన్ని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్ నిర్మాణంను పూర్తి చేయిస్తారని మంత్రి మల్లారెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, వైస్‌ఎంపిపి సుజాత, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి, ఎంపిడిఓ జి.వాణి, శామీర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, జడ్పీకోఆప్షన్ జహీర్, శామీర్‌పేట ఎంపిటిసి డి.సాయిబాబు, ఉపసర్పంచు ఎన్.రమేశ్, గ్రామాల సర్పంచులు గుర్క కుమార్‌యాదవ్, ఎస్.మోహన్‌రెడ్డి, ఎంపిటిసిలు ఎస్.ఇందిర,ఎ.ఇందిర, మండల రైతుబంధు అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి బి.ఓంప్రకాశ్, మండల దళితసేన అధ్యక్షులు వి.మురళి, నాయకులు ఎండి.అఫ్జల్‌ఖాన్, వంగ వెంకట్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, చాంద్‌పాష, డి.నవీన్, మేడి రవి, మేడి భాస్కర్, బి.రవీందర్, పవన్, కుమార్, మురళిచారి, ఇలియాస్, పలువురు దళిత సంఘాల నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్ర శిక్ష కాంట్రాక్టు పోస్టుల భర్తీ

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** జిల్లాలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు పోస్టుల భర్తికి 2019 నవంబర్‌లో వెలువడిన నోటిఫికేషన్ ఆధారంగా చూపిన ఖాళీలను ఆన్‌లైన్ ద్వారా పరీక్ష రాసి అర్హత పొందిన అభ్యర్థులను నియమించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా విద్యాశాఖ అధికారిని రేణుక దేవి ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత సాధించిన అభ్యర్థులు మెరిట్ లిస్టును జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలోని నోటీసు బోర్డుపై అలాగే జిల్లాలోని మండల విద్య వనరుల కేంద్రంలోని నోటిసు బోర్డులపై ప్రదర్శించడం జరిగిందని ఆమె తెలియజేశారు. పరీక్ష రాసిన అభ్యర్థులు తమ మార్కులను చూసుకొని అర్హత సాధించిన అభ్యర్థులను రోస్టర్ మరియు మెరిట్ ఆధారంగా కాంట్రాక్టు పద్దతిలో భర్తీ చేయడం జరుగుతుందని ఆమె తెలియజేశారు.

## బిటి,పత్తి విత్తనాలను నిర్ధేశించిన ధరకే విక్రయించాలి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
బిటి,పత్తి విత్తనాలను భారత ప్రభుత్వం నిర్ధేశించిన గరిష్ట ధర కంటే ఎక్కువ ధరకు అధికృత డీలర్ అమ్మరాదని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.విత్తనాల విక్రయాలలో రైతులకు నకిలీ,లూజ్ మరియు గుర్తింపు పొందని పత్తి విత్తనాలను ఎట్టి పరిస్థితులలో అమ్మరాదని,విత్తనాల కృత్రిమ కొరత సృష్టించరాదని క్రయ విక్రయాలను ఎప్పటికప్పుడు దస్త్రాలలో నమోదు చేయడంతో పాటు స్టాక్ బోర్డుపై నమోదు చేయాలని ఆయన తెలిపారు.పై సూచనలను ఎవరైనా అతిక్రమిస్తే వారి లైసెన్సు రద్దు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు (ఈసి యాక్ట్ 1955 ) ప్రకారం తీసుకోవడం జరుగుతుందన్నారు.భారత ప్రభుత్వం నిర్ధేశించిన పత్తి విత్తనాల గరిష్ట ధర 1,బిజి -1 రూ.635 2.జిబి -2 రూ.853 ప్రకారం రైతులు గమనించాలన్నారు.విత్తనాలను కొన్న తర్వాత రైతు తప్పనిసరిగా రసీదు తీసుకొని మరియు జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు.ఎవరైనా డీలర్ పత్తి విత్తనాలను అధిక ధరకు అమ్మినట్లు గుర్తించినచో నేరుగా దగ్గరలో ఉన్న మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయవలేనని ఆయన తెలియజేశారు.

# ఐసీడిఎస్ బ్రతికుండాలంటే ఉద్యమం ఉధృతం చేయాలి

**-కార్మిక సంఘ నాయకుల పిలుపు**
**-రాష్ట్ర వ్యాప్తంగా 15 రోజుల పాటు సాగిన అంగన్‌వాడీ ఉద్యోగుల జీపుజాత**
**-మహేశ్వరంలో ముగింపు సభకు భారీగా తరలివచ్చిన అంగన్‌వాడీల ఉద్యోగులు**
**-కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా కక్ష సాధింపు చర్యలపై పోరాటానికి సిద్దంగా ఉండాలి**
**: ఉద్యోగ సంఘాల పిలుపు**



**మహేశ్వరంజూన్30(ప్రభాతవార్త)**
రాష్ట్రంలో అంగన్‌వాడి టీచర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని గత 15 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగిన జీపు జాత కార్యక్రమ ముగింపు సభ శుక్రవారం మహేశ్వరంలో ముగిసింది.ఈ సభకు పలు ప్రాంతాల నుంచి భారీగా ఐసిడిఎస్ ఉద్యోగులు తరలివచ్చారు.ఈ సభకు ముఖ్య అతిదిగా హాజరైన రాష్ట్ర సిఐటియు ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ ఐసిడిఎస్‌కు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించకపోతే ఐసిడిఎస్ ఉద్యోగులు తమ ఉద్యమాన్ని మరింత తీవ్ర తరం చేయడానికి సిద్దంగా ఉన్నారని ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించుకొని ముందుకు సాగాలని ఆయన హితువు పలికారు.బడ్జెట్‌పెంచక పోతే కేంద్ర రా ష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించడానికి పోరుబాటపడుతున్నారని భూపాల్ పేర్కోనారు.ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ ఐసిడిఎస్ శాఖకు కేటాయించవల్సిన బడ్జెట్‌ను కేటాయించకుండా,కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలు తత్సారం చేస్తు ఈ శాఖను ఎత్తి వేయడానికి శ్రీకారం చుడుతుందని ఆమే విమర్శించారు. జాతీయ విద్యా విధానం ద్వారా ఐసిడిఎస్‌ను ఎత్తి వేయడానికి కుట్ర జరుగుతుందని ఆమే ఆరోపించారు.గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న అంగన్వాడీలు ఆర్థికంగా నష్ట పోతున్నారని బడ్జెట్ కేటాయింపులో పక్ష పాతం వహించడం పట్ల ఆమే ఆందోళనవ్యక్తంచేశారు. ఇలాంటి దొరణి వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు మానసికంగా అనారోగ్యానికి గురవుతున్నారని ఆమే పెర్కోన్నారు.అంగన్వాడీలను గుర్తించి వారికి తగిన సదుపాయాలు కల్పించాలని ఆమే కోరారు.ఉద్యోగ భద్రత కార్మికులకు అందవల్సిన కనీస సదుపాయాలు అందించక పోవడం పట్ల ఆమే అవేదన వ్యక్తం చేశారు.కనీస చట్ట బద్దతతో కూడిన హక్కులు ఇఎస్ఐ, పిఎఫ్ గ్రాట్యూటి రిటైర్మెంట్ బెనిఫిట్ కూడా ఇవ్వడం లేదన్నారు. గత 13 సంవత్సరాల క్రితం ఇండియాన్ లేబర్‌కాన్ఫరెన్స్ సిఫార్స్ చేసిన కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. సూప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన గ్రాట్యూటీని తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఇంత వరకు అమలు చేయడం లేదన్నారు.దేశ ప్రధాన మంత్రి పిల్లలకు పోషకాహారం లోపించకుండా ఉండాలంటే భజన చేయాలని ఉచ్చిత సలహాలు ఇవ్వడం పట్ల జయలక్ష్మి తీవ్రంగా విమర్శించారు.ఐసిడిఎస్ సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించక పోవడంతో 60 శాతం నిధులతో ఐసిడిఎస్ అరకొర సమస్యల మధ్య కొనసాగుతుందన్నారు.కేంద్రంలో 9 సంవత్సరాలుగా అధికారంలో కొనసాగుతున్నా బిజెపి ప్రభుత్వం అంగన్వాడీల అభివృద్ధి కోసం చర్యలు చేపట్టడం లేదన్నారు.నిత్యం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీత భత్యాలు పెంచడంలేదన్నారు.2018 లో టీచర్లకు 1500, హెల్పర్లకు750, మినీ హెల్పర్లకు 1250,పెంచి బడ్జెట్‌లో 40శాతం నిధులు తగ్గించడం వల్ల రాష్ట్రం వీటిని చెల్లించడం సాధ్యం కాదని సాకు చెప్పడం పట్ల ఆమే అభ్యంతరం వ్యక్తంచేశారు.జాతీయ విద్యా విదానం పాలసీ ద్వారా ఐసిడిఎస్ వ్యవస్థను నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహించడం మంచిది కాదని, ఆన్‌లైన్ల ద్వారా ఆనేక యాప్‌లు ఏర్పాటు చేస్తు పనిభారం కూడా పెంచిందన్నారు.ఈ ముగింపు కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేశ్, సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ,కార్యదర్శులు రాజు, చంద్రమోహన్, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షులు రాజ్యలక్ష్మి,జిల్లా ప్రధాన కార్యధర్శి కవిత,జిల్లా ఉపాధ్యాక్షులు రవికుమార్, కిషన్‌జగదీష్,రుద్రకుమార్, సాయిబాబు, జిల్లా సహాయ కార్యదర్శి స్వప్న జిల్లా కమిటి సభ్యులు శేఖర్,బాలరాజ్ పోచంనేని క్రిష్ణ, బుగ్గరాములు, క్రిష్ణ, సిహెచ్ మల్లేశ్ తదితరులు పాల్గోన్నారు.

## గ్రూప్-4 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
గ్రూప్ -4 పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు.శుక్రవారం గ్రూప్ -4 పరీక్షల నిర్వహణపై టిఎస్ పిఎస్సి చైర్మన్ జనార్ధన్ రెడ్డి ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్లు,అదరపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తగు సూచనలు,మార్గదర్శకాలను నిర్ధేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....గ్రూప్ -4 పరీక్షలకు జిల్లాలో 18,120 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని అందుకు గానూ 67 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు 13 రూట్స్‌ను గుర్తించడం జరిగిందన్నారు.పరీక్షల నిర్వహణపై ఎగ్జామినేషన్ చీఫ్ సూపరింటెండెంట్‌లు లైసెన్ ఆఫీసర్లు రూట్ ఆఫీసర్లతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి విధుల నిర్వహణపై తగు సూచనలు ,సలహలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ ,ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్,డిఆర్ఓ అశోక్ కుమార్,డిఈవో రేణుకా దేవి,డిడబ్ల్యుఓ లలిత కుమారిలతో కలిసి గ్రూప్ -4 పరీక్షల్లో విధులు నిర్వహించే చీఫ్ సూపరింటెండెంట్‌లు,లైసెన్ ఆఫీసర్లు,రూట్ ఆఫీసర్లు, అధికారులతో జూమ్ మీటింగ్ ఏర్పాటు చేసి పరీక్ష కేంద్రాల్లో వివిధ మౌలిక సదుపాయాల కల్పన,విధుల్లో నిర్వహించాల్సిన బాధ్యతలు ,అనుసరించాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేయడం జరిగింది. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పరీక్షా కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావునీయకుండా అధికారులందరూ సమన్వయంతో పని చేసి పరీక్ష సజావుగా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.అధికారులు ముందస్తుగా పరీక్ష కేంద్రాన్ని సందర్శించి, అవసరమైన అన్ని ఏర్పాట్లు సరిచేసుకోవాలన్నారు.పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు,సెల్ ఫోన్లు అనుమతించరాదని అన్నారు.పరీక్ష కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.పరీక్షా కేంద్రాలను అభ్యర్థులు ఉదయం 9 : 45 గంటలకు ,మధ్యాహ్నం 2 : 15 తర్వాత ఎవరిని అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద భద్రత ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పట్టణ శివార్లలో ఉన్న పరీక్ష కేంద్రాల సమీపంలో భోజనాల సౌకర్యం అనుమతించాలని తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద విదార్థినీలను చేసేందుకు ప్రత్యేకంగా మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు

### గ్రూప్ -4 హెల్ప్‌లైన్ నెంబర్

జిల్లాలో గ్రూప్ -4 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఏవేనీ సందేహాలు,సమస్యలు నివృత్తి చేసుకునేందుకు కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.అభ్యర్థులు హెల్ప్‌లైన్ నెంబర్ 7995061192ను సంప్రదించవలసిందిగా కలెక్టర్ తెలిపారు.

## సిసిరోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు నిధులు

**ఘట్‌కేసర్, జూన్ 30, ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కలి ్పంచేందుకు కృషి చేస్తున్నామని చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 10వ వార్డులోని పటేల్‌నగర్‌లో శుక్రవారం ఆమె స్థానిక కౌన్సిలర్ బర్ల శశికళలతో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా రూ.10 లక్షలతో చేపట్టిన భూగర్బ డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం కాలనీలోని పలు వీధులలో తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ నుంచి సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాలకు నిధులు కేటాయించి పనులు చేయిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. కాలనీలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని, ప్రజాసమస్యలను తీర్చేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, ఇడబ్ల్యుఎస్‌కాలనీ అధ్యక్షులు కేశవపట్నం అంజనేయులు, నాయకులు దంతూరి గోపాల్‌గౌడ్, కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, రాఘవరెడ్డి, సురేశ్ పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ పటేల్‌నగర్‌లో డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, కౌన్సిలర్ శశికళ

## లారీ డ్రైవర్‌పై యువకుల దాడి

**షాద్‌నగర్, జూన్ 30, (ప్రభాతవార్త) :**
పటాన్‌చెరువు నుంచి ఐరన్ లోడ్‌తో బెంగూళుర్ వెళుతున్న లారీ డ్రైవర్ మార్గ మధ్యంలో బుధవారం రాత్రి షాద్‌నగర్ పట్టణంలో ఆగాడు. అదే సమయంలో అటుగా వచ్చిన ముగ్గురు యువకులు లారీ డ్రైవర్ పై దాడి చేసి రక్తగాయాలు చేసిన సంఘటన షాద్‌నగర్‌లో ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ సంఘటన వివరాల్లోకి వెళితే... బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... షాద్‌నగర్ పట్టణంలోని ఇస్లాంపూర్ కాలనీకి చెందిన మహమ్మద్ గౌస్ వృత్తి రీత్యా లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఎప్పటి మాదిరిగానే బుధవారం రాత్రి పటాన్‌చెరువు దగ్గర ఉన్న పెన్నా రెసిడెన్షియల్ కంపెనీ నుంచి ఐరన్ లోడ్ చేసుకొని బెంగుళూరుకు తీసుకెళ్లే క్రమంలో రాత్రి 12.30 గంటల సమయంలో షాద్‌నగర్‌కు చేరుకొని పట్టణంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద లారీని నిలిపి కొద్ది నిద్రించేందుకు ఉపక్రమించాడు. అంతలో అక్కడే ఉన్న తమ మిగత లారీల వద్ద ఎవరో గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు లారీలలో డిజిల్ దొంగతనాలకు పాల్పడటం చూసి వారిని మందలించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఆ ముగ్గురు యువకులు గౌస్‌పై ఎదురు దాడి చేసి బాధితుడి కన్ను, తలపై బలమైన గాయాలు చేశారు. దీంతో వెంటనే బాధితుడు గౌస్ తన తమ్ముడైన ఎం.డి.ఇలియాస్‌కు ఫోన్ చేసి జరిగిన విషయం తెలపడంతో అక్కడి చేరుకున్న తమ్ముడు గొడవను విడిపించి రక్తగాయలైన గౌస్‌ను స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా బాధితుడు గౌస్ తనపై దాడి చేసిన యువకులు షాద్‌నగర్‌కు చెందిన అభిలాష్, గణేష్, మనోజ్‌గా గుర్తించామని బాధితుడు తెలిపారు. యువకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు డిమాండ్ చేశారు.

## తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడి మృతి

**కడ్తాల్,జూన్ 30 ప్రభాతవార్త :**
తాటిచెట్టుపై నుండి జారిపడి ఓ గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన, మండల పరిధిలోని చారకొండ గ్రామంలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు ఎస్సై హరిశంకర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం చరికొండ గ్రామానికి చెందిన వల్లపుదాసు నర్సింహగౌడ్ (55) కుల వృత్తిలో భాగంగా, ఎప్పటిలాగే శుక్రవారం ఉదయం గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలంలో కల్లు గీసేందుకు తాటిచెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు నడుముకు ఉన్న మోకు జారడంతో, నర్సింహగౌడ్ తాటిచెట్టుపై నుండి కిందపడి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు క్షతగాత్రుడిని, చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందిస్తుండగా నర్సింహగౌడ్ మృతి చెందాడు. మృతుడికి భార్య రాములమ్మ, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్ట నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మేడ్చల్ మున్సిపల్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా ప్రేమలత



గుండ్లపోచంపల్లి మున్సిపల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలికి నియామక పత్రాన్ని అందజేస్తున్న టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి

**మేడ్చల్, జూన్ 30. ప్రభాతవార్త ః**
మేడ్చల్ మున్సిపల్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా చెవిటి ప్రేమలతను నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమలత మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించినందుకు పార్టీకి కట్టుబడి పని చేస్తూ మున్సిపాలిటీలో పార్టీ అభివృద్ధికి తన శక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

**గుండ్లపోచంపల్లి మున్సిపల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మరీలు**

గుండ్లపోచంపల్లి మున్సిపల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మరీలును నియమిస్తూ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నియామక పత్రాన్ని జారీ చేశారు. ఈ పత్రాన్ని టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి శుక్రవారం ఆమెకు అందజేశాడు. ఈ కార్యక్రమంలో గౌడవెల్లి సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా గణేష్



నియామక పత్రాన్ని అందుకుంటున్న చిట్టిమిల్ల గణేష్

**మేడ్చల్, జూన్ 30. ప్రభాతవార్త ః**
పద్మశాలి సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడుగా మేడ్చల్ మండలంలోని మునీరాబాద్ గ్రామ సర్పంచ్ చిట్టిమిల్ల గణేష్ నియమిస్తూ అఖిల బారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మచ్చ ప్రభాకర్‌లు నియామక పత్రాన్ని అందజేశారు. నగరంలోని పద్మశాలి భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యక్రమ అనంతరం గణేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడుగా నియమించినందుకు సంఘం అభివృద్ధి అహర్నిషలు కృషి చేస్తానని, పద్మశాలి కులస్తుల సామాజిక, రాజకీయ ఎదుగుదలకు తన వంతు సహకారం అందజేస్తానని తెలిపాడు.

## బిఎస్‌పి మండల అధ్యక్షుడిగా తుడుం సత్యనారాయణ



నియామక పత్రాన్ని అందజేస్తున్న బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాయక్

**మేడ్చల్, జూన్ 30. ప్రభాతవార్త ః** మేడ్చల్ మండల బిఎస్‌పి అధ్యక్షుడుగా మేడ్చల్ పట్టణానికి చెందిన తుడుం సత్యనారాయణను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాయక్ నియామక పత్రాన్ని అందజేశాడు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టి ప్రధాన కార్యదర్శి ఇటుకల అంబేద్కర్, కోశాదికారి శ్రీహరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సమాచారాన్ని చేరవేసేందుకు ట్యాబ్‌లు ఎంతో ఉపయోగకరం : ఏఎంఓ రవిగౌడ్



ప్రధానోపాధ్యాయులకు ట్యాబ్‌లను అందజేస్తున్న రవిగౌడ్

**పెద్దేముల్, జూన్ 30, ప్రభాతవార్త:**
పాఠశాలల సమగ్ర సమాచారాన్ని ఉన్నతాధికారులకు చేరవేసేందుకు ట్యాబ్‌లు ఎంతో ఉపయోగకరమని డిఈఓ కార్యాలయం ఏఎంఓ రవిగౌడ్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా విద్యాదికారి కార్యాలయంలో పెద్దేముల్ మండలంలోని 46 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఏఎంఓ రవిగౌడ్ ట్యాబ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా రవిగౌడ్ మాట్లాడుతూ ట్యాబ్‌ల ద్వారా విద్యార్థుల వివరాలు, రోజు వారి మధ్యాహ్న భోజనం నమోదు,యుడైస్ వివరాలు, పాఠ్యపుస్తకాలలోని క్యూఆర్ కోడ్‌స్కాన్ చేయడం ద్వారా పాఠాలు కూడా తరగతి గదిలో వినిపించడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, నవీన్‌కుమార్, నర్సిములు, రమణరావు, వారిజ, పులిందర్‌రెడ్డి, అనురాధ, రాధ,సంగప్ప, సునిత, ప్రణయ్, బాగ్యలక్ష్మి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలలో వంశరాజ్ వారిని భాగం చేయాలి

**- యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ధీమ గణేష్**

**షాద్‌నగర్, జూన్ 30, (ప్రభాతవార్త) :** రాష్ట్రంలో ప్రభుత్వం కల్పించే ప్రతి సంక్షేమ పథకాలలో వంశరాజ్ వారిని భాగం చేయాలని వంశరాజ్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ధీమ గణేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వంశరాజ్ యువజన అధ్యక్షుడు ధీమ గణేష్‌ను శుక్రవారం ఆ సంఘం యువకులు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దీమ గణేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో వంశరాజ్ కులాస్తులకు జనాభా ప్రతిపాదిన అన్ని విధాలుగా రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎంబీసీలో మాకు ఇచ్చే రిజర్వేషన్లు తప్పకుండా ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వంశరాజ్ వంశస్తులందరిని, యువకులను కలుపుకొని వంశరాజ్ ఉన్నతికై కృషి చేస్తామని ఆయన వివరించారు. రాష్ట్ర సంఘం తన పై నమ్మకంతో యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించినందుకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. తన అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న యువతకు, నాయకులకు రుణపడి ఉంటానని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాస్లాబాద్, అయ్యవారిపల్లి, పీర్జాపూర్ తదితర గ్రామాల యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వంశరాజ్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ధీమ గణేష్‌ను సన్మానిస్తున్న యువకులు

# నేడు గ్రూపు-4 పరీక్షలు.. ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్ అమోయ్‌కుమార్

**-జిల్లా వ్యాప్తంగా 187పరీక్షా కేంద్రాలు ఏర్పాటు**
**-పరీక్షలు రాయనున్న 90,220మంది అభ్యర్థులు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 30, ప్రభాతవార్త**
జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (గ్రూపు-4పరీక్షలు (జూలై 1న) శనివారం జరుగుతున్నందున దీనికి సంబంధించి పూర్తి ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. నగరం నుంచి టిఎస్ పిఎస్‌సి చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, సభ్యులతో కలిసి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూలై 1న శనివారం గ్రూపు-4పరీక్షలు జరుగనున్నందున ఏర్పాట్లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు అంశాలపై చైర్మన్ పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా జూలై 1న గ్రూపు-4పరీక్షలు ప్రశాంతంగా సజావుగా జరిగేలా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడమైనది. టిఎస్‌పిఎస్‌సి సూచనల ప్రకారం అధికారులు ముందస్తు కార్యచరణతో అన్ని రకాల పకడ్బందీగా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 56రూట్లలో గ్రూపు-4 పరీక్షలకు సంబంధించి 187పరీక్షా కేంద్రాలలో పరీక్షలను నిర్వహించటం జరుగుతుందని ఈ పరీక్షలకు 90,220 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన వివరించారు. అభ్యర్థులకు



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ అమోయ్‌కుమార్, అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, పలువురు అధికారులు

ఎలాంటి ఇబ్బందులు లేకుండ కేంద్రాల్లో పూర్తి ఏర్పాట్లు చేశామన్నారు. రెండు విడతలుగా జరిగే పరీక్షలకు నిర్ణీత సమయం దాటిన తరువాత అభ్యర్థులను పరీక్ష కేంద్రాలలోకి అనుమతించబోరని కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచించారు. హాల్‌టికెట్‌తో పాటు ఒరిజినల్ గుర్తింపు కార్డును వెంట తీసుకవెళ్లాలన్నారు. నియమ,నిబంధనల ప్రకారం పరీక్షలు ప్రశాంతగ నిర్వహిస్తామని ఆ చైర్మన్ జనార్దన్‌రెడ్డికి జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ వివరించారు.

# సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన అభిమానులు

**కడ్తాల్,జూన్ 30 ప్రభాతవార్త :**
ఐక్యత ఫౌండేషన్ ద్వారా కల్వకుర్తి నియోజకవర్గంలో అన్ని గ్రామాలు, తండాలను విస్తృతంగా పర్యటించి అభాగ్యులకు ఆపన్నహస్తం అందించారు. గూడు నీడలేని పేద ప్రజలకు సొంతింటి నిర్మాణం చేసి ఆదుకున్నారు. నిరుద్యోగులకు ఉచిత శిక్షణ అందించి వారికి యూనిఫాం బుక్స్ అందజేశారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పించారు. పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచి నీటిని అందించారు. అంతేకాకుండా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో కలిసి ఇకనుండి ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఢిల్లీ నుండి శుక్రవారం కడ్తాల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి భారీ ఎత్తున స్వాగతం పలికి గజమాలతో సన్మానించి ముచ్చర్ల గేట్‌నుండి తలకొండపల్లి చౌరస్తా వరకు టపాసులు కాలుస్తూ కళాకారులతో కల్వకుర్తి నియోజకవర్గం నుచి కాంగ్రెస్ పార్టీ అభిమానులు, ఐక్యత ఫౌండేషన్ మహిళలతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం మైసిగండి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థ



సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని గజమాలతో సన్మానించి స్వాగతం పలుకుతున్న అభిమానులు

ప్రసాదాలు అందజేశారు. అక్కడినుండి భారీ ర్యాలీలో కల్వకుర్తి బయలుదేరారు. కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు వరప్రసాద్‌రెడ్డి, రేవంత్ మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షులు అసిఫ్ అలీ, సర్పంచ్‌లు శంకర్, పాండు నాయక్, మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, రంగారెడ్డి జిల్లా యువజన సంఘం అధ్యక్షులు రవికాంత్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, కల్వకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

# అద్రాస్‌పల్లి గ్రామంలో మంత్రి మల్లారెడ్డి పాదయాత్ర



అద్రాస్‌పల్లి గ్రామంలో మంత్రి మల్లారెడ్డి పాదయాత్ర చేసి సమస్యలు తెలుసుకున్న దృశ్యం

**శామీర్‌పేట, జూన్ 30, ప్రభాతవార్త**
అద్రాస్‌పల్లి గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకోవటానికి స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి పాదయాత్ర చేశారు. శుక్రవారం మూడుచింతలపల్లి మండలంలోని అద్రాస్‌పల్లి గ్రామంలో మంత్రి మల్లారెడ్డి ప్రజాప్రతినిధులతో, ప్రజలతో కలిసి పాదయాత్ర చేశారు. గ్రామస్థులతో కలిసి పర్యటించి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముదిరాజ్ భవన నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. ఇటీవల ఇంట్లో ప్రమాదవశాత్తు (సిలిండర్ పేలి) అగ్నిప్రమాదం జరిగిన బాధితుని ఇంటిని సందర్శించి బాధితుడు భాస్కర్‌కు ఆర్థిక సహాయంను మంత్రి మల్లారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డితో పాటు ఆ గ్రామ సర్పంచు బి.లలితనర్సింలు, బిఆర్ఎస్ నాయకులు జి.హరిమోహన్‌రెడ్డి, వి.సుదర్శన్, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. ఆ తరువాత నాగిశెట్టిపల్లి గ్రామాన్ని సందర్శించి మొగుళ్ల హేమ్‌రెడ్డి నివాసాన్ని సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను మంత్రి మల్లారెడ్డి పరామర్శించారు. దీనిలో ఆ గ్రామ సర్పంచు కృపాకర్‌రెడ్డితో పాటు మండల బిఆర్ఎస్ నాయకులు జి.హరి మోహన్‌రెడ్డి, తదితరులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## హార్డ్‌వేర్ దుకాణంలో దొంగతనం



దొంగతనం జరిగిన జగదాంబ ఎంటర్ ప్రైజెస్ హార్డ్‌వేర్ దుకాణం

**శంకర్‌పల్లి, జూన్ 30 ప్రభాతవార్త:**
శంకరపల్లి మండల పరిధిలోని దొంతపల్లి గ్రామంలో ఉన్న జగదాంబ ఎంటర్ ప్రైజెస్ హార్డ్‌వేర్ షాప్‌లో గురువారం రాత్రి దొంగతనం జరిగింది. దుకాణం యజమాని ముఖేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దుకాణంలోని విలువైన వైర్లు, ఎంసిబిలు దొంగతనం చేశారు. వీటి విలువ రూ.3.50 లక్షలు ఉంటుందని యజమాని తెలిపారు. ఈ వివరాలతో ఆయన మోకిలా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణీ



.ఉప్పరిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను పంపిణీ చేసిన దాత ఉప్పరిపల్లి గ్రామ మాజీ సర్పంచు కట్టెల రవీందర్, పాల్గొన్న కౌన్సిలర్ పి.పాండు,పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తదితరులు

**శామీర్‌పేట, జూన్ 30, ప్రభాతవార్త**
ఉప్పరిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఆ గ్రామ మాజీ సర్పంచు, దాత కట్టెల రవీందర్ నోట్‌బుక్స్‌ను ఉచితంగ అందజేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని ఉప్పరిపల్లి పాఠశాలలో ఆయన విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను ఉచితంగ పంపిణీ చేశారు. ప్రతి ఏటా విద్యార్థులను ప్రోత్సహించటానికి ఉచితంగ నోట్‌బుక్స్, మెటీరియల్స్‌ను అందజేస్తున్నట్లు రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పి.పాండు, మాజీ సర్పంచులు వి.లక్ష్మినారాయణ, వి.రాంచందర్, నాయకులు కట్టెల రాజు, పలువురు నాయకులు, పాఠశాల చైర్మన్ కృష్ణ, శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమార్, ఉపాధ్యాయులు సత్యం, స్నేహలత, రాజు, రాధ, సత్యవతి, విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులకు ఉచితంగ నోట్‌బుక్స్‌ను మాజీ సర్పంచు కె.రవీందర్ పంపిణీ చేసినందుకు పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ఆయనకు దన్యవాదాలు తెలిపారు.

## నేటి గ్రూపు-4 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

**ఘట్‌కేసర్, జూన్ 30, ప్రభాతవార్త:** శనివారం జరుగనున్న టీఎస్‌పీఎస్‌సీ గ్రూపు-4 పరీక్షకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఘట్‌కేసర్ మండలంలో పరీక్షల నిర్వహణకు గాను 15 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఘట్‌కేసర్ తహశీల్దార్ ఎన్.విజయలక్ష్మి ఆధ్వర్యంలో పరీక్షల నిర్వహణకు సంబంధించి అధికారులు, పోలీసులు కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు, ఓఎంఆర్ షీట్ల సరఫరాను చేస్తున్నారు. మండలంలో 10,920 మంది అభ్యర్థులు గ్రూపు-4 పరీక్షలు రాస్తున్నారు. యంనంపేట్‌లోని శ్రీనిధి, అంకుశాపూర్ ఏసీఈ, ఘణాపూర్ కేపీఆర్ఐటీ, కాచవానిసింగారం దివ్యానగర్‌లోని నల్ల మల్లారెడ్డి, వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీ, కొండాపూర్ సంస్కృతి, విజ్ఞాన్ మహిళా, ఎదులాబాద్ మెఘా మహిళా, అవుషాపూర్ అల్‌ప్రోజ్, విబీఐటీ, చౌదరిగూడ విజయపురికాలనీలోని ప్రిన్‌స్టన్, ఘట్‌కేసర్ శ్రీవివేకానంద జూనియర్, శ్రీచైతన్యడిగ్రీ, ఐఐటీఎం డిగ్రీ, కెఎల్ఆర్‌నగర్ రిషి స్కూల్‌లలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-1 జనరల్ నాలెడ్జ్, మధ్యా హ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పేపర్-2 సెక్రటేరియేట్ ఎబిలిటీస్ పరీక్షలు జరుగనున్నాయి. ఈసందర్భంగా మల్కాజగిరి ఏసీపీ నరేశ్‌రెడ్డి పర్య వేక్షణలో ఘట్‌కేసర్, పోచారం ఐటీ కారిడార్ ఇన్‌స్పెక్టర్లు ఎం.మహేందర్‌రెడ్డి, వి.అశోక్‌రెడ్డిల ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



పోచారం మున్సిపల్ 9 వ వార్డులో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 30, ప్రభాతవార్త:**
విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు, పండ్లు పంపిణీ చేయడంలో ఎంతో ఆనందంగా ఉందని పోచారం మున్సిపల్ 9 వ వార్డు కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 9 వ వార్డు రాజీవ్ గృహకల్ప కాలనీలో గల ప్రభుత్వ పాఠశాలలో కౌన్సిలర్ బాల్‌రెడ్డి శుక్రవారం దాదాపు 200 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పండ్లు పంపిణీ చేశారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపైననే ఉందని అన్నారు. అన్ని విధాలుగా తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వసతులు కల్పిస్తుందని అన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకుని భవిష్యత్తుకు బంగారు పునాది వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌తో పాటు వార్డు డివిజన్ అధ్యక్షుడు శ్రీనుగౌడ్, ఉపాధ్యక్షుడు విఘ్నేష్, మహిళా ప్రెసిడెంటు దీప్తి, బద్రీ, సురేశ్, యూత్ అధ్యక్షుడు శివ చౌదరి, వరికుప్పల బాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుతో ముళ్లకంపను తొలగించిన టిపిఓ



తూంకుంటలో కొందరు రోడ్డును బంద్ చేసి కందకం తీసి, ముళ్లకంపను వేయటంతో టిపిఓ కరుణాకర్ సందర్శించి వాటిని తొలగించి రోడ్డు క్లియర్ చేసిన దృశ్యం

**శామీర్‌పేట, జూన్ 30, ప్రభాతవార్త**
తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని 7వ వార్డులో కొందరు ప్రజలకు ఇబ్బంది కల్గే విధంగ రోడ్డులో కందకం తీసి ముళ్లకంపను వేసి రోడ్డును బంద్ పెట్టారని చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్‌ను కలిసి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఆ వెంటనే తూంకుంట మున్సిపల్ కమిషనర్ జైతురామ్‌నాయక్ స్పందించి టిపిఓ కరుణాకర్‌కు రోడ్డు సమస్యను పరిష్కరించాలని సూచించటంతో ఆ వెంటనే టిపిఓ కరుణాకర్ ఆ రోడ్డును సందర్శించారు. రోడ్డులో ఉన్న ముళ్ల కంపను తొలగించి రోడ్డును డోజర్‌తో చదును చేయించారు. అయితే కొందరు రోడ్డుకు కందకం తీసి ముళ్లకంపను వేశారని, దీంతో పిల్లలకు, ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు కల్గించారని కమిషనర్,టిపిఓకు ఫిర్యాదు చేయటంతో ఆ రోడ్డును టిపిఓ సందర్శించి క్లియర్ చేశారు.

## మేడ్చల్ టీడీపీ ఇంచార్జ్ వెంకటేశ్‌కు సన్మానం



వెంకటేశ్‌ను సన్మానిస్తున్న ఘట్‌కేసర్ మండల టిడిపి నాయకులు

**ఘట్‌కేసర్, జూన్ 30, ప్రభాతవార్త:**
మేడ్చల్ నియోజకవర్గం టీటీడీపీ ఇంచార్జ్‌గా నియమితులైన సుంకరి వెంకటేశ్‌ను శుక్రవారం ఘట్‌కేసర్ మండల పార్టీ నాయ కులు సన్మానించారు. మండల టీడీపీ అధ్యక్షులు వేముల సంజీవ గౌడ్ అధ్యక్షతన మండల, మున్సిపాలిటీల నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ బలోపేతం చేయడానికి సంబంధించిన విషయాలపై నాయకులు చర్చించారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన మేడ్చల్ ఇంచార్జ్ సుంకరి వెంకటేశ్‌ను నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలో పార్టీ పటిష్టత కోసం నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమం లో ఉపాధ్యక్షులు సామల జగన్మోహన్‌రెడ్డి, నాయకులు ఎండీ. యాసీన్, టి.మహేశ్, పాటి సురేందర్‌రెడ్డి, నాగారం మున్సిపల్ అధ్యక్షులు కొండా జంగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమాశంకర్, ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షు లు ఎస్.కృష్ణారావు, జి.అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలపై గడపగడపకు బిజెపి



కరపత్రాలతో బిజెపి నాయకులు

**దోమ.జూన్ 30 ప్రభాతవార్త.**
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అబివృద్ధి కార్యక్రమాలు గడపగడపకు తెలియజేస్తున్నామని దోమ మండల బిజెపి అధ్యక్షులు శేరి రాంరెడ్డి,జిల్లా నాయకులు అజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.శుక్రవారం నాడు దోమ మండల పరిదిలోని దొంగయెన్కెపల్లి గ్రామములో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అబివృద్ధి కార్యక్రమాలపై ఇంటింటికి తిరిగి ప్రజలకు తెలియజేస్తున్నారు.ఈ సందర్భముగ వారు మాట్లాడుతూ మహాజన్ సంపర్క్ అబియాన్ కార్యక్రమములో బాగంగ ప్రదానమంత్రి నరేంద్రమోడి తొమ్మిది సంవత్సరాలు అబివృద్ధి చేసిన పథకాలు ప్రజలకు తెలియజేస్తున్నామని అన్నారు.కేంద్రములో రాష్ట్రములో బిజెపి ప్రభుత్వం అదికారంలోకి వస్తే దేశంలోని,రాష్ట్రంలో ప్రజలకు సురక్షితమైన పాలనతోపాటు మంచి అబివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు.అందుకు ప్రజలు ఆలోచించి ప్రజలకు మంచి చేసె నాయకునికి ఓటు వేసి బిజెపి కి మద్దతు తెలుపాలని కోరారు.ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు ఆంజనేయులు,నాగేంద్రం, మణికంఠ, శివాజీ,రాఘవరెడ్డి, గోపాల్,మల్‌రెడ్డి,అనిల్‌కుమార్,కార్యక్తలు పాల్గోన్నారు.

## మహేశ్వరం, కందుకూర్ మండలాల్లో గ్రామ పంచాయతీ భవనాలకు నిధులు మంజూరు

**మహేశ్వరం జూన్ 30 (ప్రభాతవార్త)** మహేశ్వరం కందుకూర్ మండలాల్లోని నాలుగు గ్రామాలకు 20 లక్షల రూపాయాల చోప్పున ప్రభుత్వం 80 లక్షల రూపాయాలను మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి సబితాఇంద్రారెడ్డి ప్రకటించారు.మహేశ్వరం మండలంలోని గంగారం, నందుపల్లి గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు నిర్మించడానికి 20 లక్షల చోప్పున కేటాయించారు. కందుకూరు మండల పరిధిలోని అన్నాజిగూడ,భేగరికంచె గ్రామాలకు 20 లక్షల రూపాయాల చోప్పున మంజూరు చేశారు.తమ గ్రామాలకు నిధులు మంజూరు చేయడం పట్ల స్థానిక గంగారం సర్పంచ్ సాలివీరనాయక్ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ప్రాపర్టీ షోను విజయవంతం చేయండి

**- మేయర్ జక్కా వెంకట్ రెడ్డి**



అన్నోజిగూడ తులిప్ హోటల్‌లో సమృద్ధి ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రాపర్టీ షో బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఫీర్జాదీగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 30, ప్రభాతవార్త:**
సమృద్ధి ఈవెంట్స్ ఆధ్వర్యంలో చేపట్టిన బిగేషస్ట్ ప్రాపర్టీ షో విజయవంతం కావాలని ఫీర్జాదీగూడ కార్పొరేషన్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ తులిఫ్ హోటల్‌లో శుక్రవారం సమృద్ధి ఈవెంట్స్ అండ్ ఎక్స్‌పోస్ ఆధ్వర్యంలో జూలై 8, 9 తెదీల్లో నిర్వహించే ప్రాపర్టీ షో బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ జక్కా వెంకట్‌రెడ్డితో పాటు ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేశ్, పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ జక్కా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ ఈస్ట్‌లో పెద్ద ఎత్తున నిర్మాణాలు అవుతున్నాయని మరి కొద్దిరోజుల్లోనే హైదరాబాద్ వెస్ట్ మాదిరిగా భవంతులు రానున్నట్లు తెలిపారు. జూలై నెల 8, 9 తేదిల్లో ఫీర్జాదీగూడలోని శ్రీ పళని కాన్వెక్షన్ సెంటర్‌లో నిర్వహించే ప్రాపర్టీ షోకు అన్యూహ స్పందన లభిస్తుందని అన్నారు. సమృద్ధి ఈవెంట్స్ ఆర్గనైజర్ కొంతం ఓంకార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్న ప్రాపర్టీ షోను రీయల్టర్లు, బిల్టర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బిల్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేశ్, పోచారం మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, కార్పొరేటర్ పద్మారెడ్డి, ఘట్‌కేసర్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, బీఆర్ఎస్ నేత బొక్కా ప్రభాకర్ రెడ్డి, రీయల్టర్లు కొంతం రాంరెడ్డి, బద్దం కృష్ణా రెడ్డి, కొంతం నర్సింహరెడ్డి, పలువురు ప్రముఖ బిల్టర్లు, రీయల్టర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిఎంరిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**శామీర్‌పేట, జూన్ 30, ప్రభాతవార్త**
అలియాబాద్ గ్రామానికి చెందిన జి.శ్రీనివాస్‌కు సిఎం రిలీఫ్‌ఫండ్ లక్ష రూపాయల చెక్కును రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి అందజేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామం నుంచి బాధితులు జి.శ్రీనివాస్ మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా సిఎంరిలీఫ్‌ఫండ్ చెక్కును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల జడ్పీటిసి సభ్యురాలు ఎం.అనితలాలయ్య, మూడుచింతలపల్లి మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జి.హరిమోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.



అలియాబాద్‌కు చెందిన బాధితునికి సిఎంరిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేసిన మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న జడ్పీటిసి ఎం.అనితలాలయ్య,నాయకులు జి.హరిమోహన్‌రెడ్డి,లాలయ్య, తదితరుల

## మేకగూడలో సిమెంట్ పనులు వేగవంతం

**-అభివృద్ధిలో రాజీపడేది లేదన్న సర్పంచ్**



మేకగూడలో సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ పాండు రంగారెడ్డి, తదితరులు

**నందిగామ జూన్30,ప్రభాతవార్త :** మేకగూడ గ్రామపంచాయతీ సర్వతోముఖాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని మేకగూడ గ్రామపంచాయతీ సర్పంచ్ పాండురంగారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం నందిగామ మండలం మేకగూడ గ్రామంలోని పశువైద్యశాల ఆవరణలో గ్రామపంచాయతీ నిధులతో సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... అభివృద్ధి పనులలో కొందరూ అడ్డంకులు సృష్టిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఎన్ని అడ్డంకులు సృష్టించిన అదిరేదిలేదు. బెదిరేది లేదు రాజీపడే ప్రసక్తే లేదని దీమా వ్యక్తం చేశారు. అందరూ మేచ్చే నచ్చే రీతిలో మేకగూడను ఆదర్శ గ్రామంలో తీర్చు దిద్దుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు సూక్యానాయక్, సత్యనారాయణ రెడ్డి, మేకం శ్రీనివాస్, గోవు చెన్నయ్య, ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎడ్ల శ్రీశైలం, కుమ్మరి శ్రీశైలం, రామస్వామి, ఎండి నజీర్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గొప్ప కళాకారుని కోల్పోయింది

**-ఉమ్మడి మండలాల ఎమ్మార్పిఎస్ నేత రవి కుమార్ సంతాపం**

**నందిగామ జూన్30,ప్రభాతవార్త :** ఆట ,పాటల మాంత్రికుడు సాయిచంద్ గొంతుకతో తెలంగాణ స్వరాన్ని ఉగ్రూతలు ఊగించిన తెలంగాణ గాణం, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గాయకుడు సాయి చంద్ గుండె పోటుతో మరణించడం చాలా బాధకరమని ఆయన మరణం యావత్ దళితులకు తీరని లోటని నందిగామ ,కోత్తూరు ఉమ్మడి మండలాల ఇంచార్జీ పెంటనోళ్ల రవికుమార్ మాదిగ తీవ్ర దిగ్బ్రాంతిని వ్యక్తం చేశారు. తన గాత్రంతో తెలంగాణ దూంధాం పాటలతో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్రం పోషించారన్నారు. గొప్ప నాయకుడిగా ఏదిగే క్రమంలో మృతి చెందాడం తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. తెలంగాణ మహోద్యమంలో ఎనలేని సేవలందించిన సాయిచంద్ జనం నాలుకలందు బ్రతికే ఉన్నారన్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న సాయి ఆకాల మరణం తెలంగాణలోని దళిత సమాజానికి తీరని నష్టమన్నారు. తెలంగాణ ప్రభుత్వం సాయి చంద్ కుటుంబానికి అండగా నిలబడి వారిని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ఇర్విన్ వద్దు.. మాడ్గులే ముద్దు



మాడ్గుల మండలంలో కొనసాగించాలని వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

**మాడ్గుల, జూన్30, ప్రభాతవార్త:-** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పరిపాలన సౌలభ్యం కోసం నూతనంగా మండలాలు ఏర్పటు చేసింది. ఈ నెల 28న నూతనంగా మాడ్గుల మండలంలోని తొమ్మిది రెవిన్యూ గ్రామాలతో ఇర్విన్ మండలంగా గెజిట్ విడుదల చేసింది. దీంతో మండలంలోని పలు గ్రామాలు తమ గ్రామాన్ని నూతన మండలం ఇర్విన్ కాకుంగా మాడ్గుల మండలం లోనే కొనసాగించాలని గ్రామా పంచాయితీలు తీర్మాలు చేస్తున్నాయి. అన్నెబోయిన్‌పల్లి గ్రామ పంచాయితీ పాలక వర్గం తీర్మాణం చేసి కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్‌యాదవ్, జిల్లా కలెక్టర్ కు అందించినట్లు సర్పంచ్ పోల్లె కళయాదయ్య తెలిపారు. కొత్తబ్రాహ్మణపల్లి పంచాయితీ పాలకవర్గం తీర్మాణంలో ఎంపిడిఓ రాఘవులు వినతి పత్రం అందజేశారు. అందుగుల. ఆర్కపల్లి, సుద్దపల్లి గ్రామాల నుండి ప్రజలు, ప్రజాప్రతినిధులు కలెక్టర్, సంబధిత అధికారులకు నూతన మండంలో కలపవద్దుని మాడ్గులలో కొన సాగించాలని ఆయగ్రామల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యార్థులకు నగదు బహుమతి



శంకర్‌పల్లి మండలం పొద్దుటూరులో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు బహుమతిని అందజేస్తున్న పొద్దుటూరు ఎంపిటిసి ప్రవళిక వెంకట్‌రెడ్డి దంపతులు

**శంకర్‌పల్లి, జూన్ 30 ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు బహుమతిని పొద్దుటూరు ఎంపిటిసి ప్రవళిక వెంకట్‌రెడ్డి దంపతులు కానుకగా అందించారు. ఒక్కో విద్యార్థికి పది వేల రూపాయల చొప్పున అందజేశారు. ప్రవళిక వెంకట్‌రెడ్డి తన తండ్రి బొల్లారం రంగారెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన జ్ఞాపకార్థం పదవ తరగతి విద్యార్థులకు చేయూతను అందించారు. తన స్వగ్రామమైన పొద్దుటూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులను ప్రోత్స హించేవిధంగా జనవరి 26 రిపబ్లిక్ డే రోజున విద్యార్థులకు ఇచ్చిన మాట ప్రకారం ఈ నగదు బహుమతిని అందించినట్లు తెలిపారు. విద్యార్థులు కొత్త బట్టలు కొనుక్కుని, చక్కటి కాలేజ్ బ్యాగ్గు కొనుక్కుని వెళ్లాలని వారు విద్యార్థులను ఉద్దేశించి చెప్పారు. ఇంటర్మీడియట్‌లో కూడా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జంగయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బూత్ స్వశక్తికర్ణ అభియాన్

**తలకొండపల్లి జూన్30, ప్రభాతవార్త :** బిజెపి పార్టీ బలోపేతానికి బూతు కమిటీ కృషి చేయాలని పలువురు నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండలంలో 18,19,20,21 బూతులలో పనులను బిజెపి నాయకులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తిరుమణి రవి గౌడ్, బిజెపి జిల్లా కార్యదర్శి శానమోని పాండు, జిల్లా కార్యవర్గ సభ్యులు పెరుమాళ్ల రాజు, యువమోర్చా రాష్ట్ర అదనపు కార్యదర్శి నిలకంఠి పాండు, మండల ప్రధాన కార్యదర్శులు సుదర్శన్, హరికాంత్, కటికల శ్రీశైలం, యువమోర్చా మండల అధ్యక్షుడు ఈసరి శ్రీకాంత్, బూత్ అధ్యక్షుడు పుట్టనగరాజ్, శ్రీను, ప్రహ్లాద్ రవి, మైనార్టీఈ మోర్చా అధ్యక్షుడు జహంగీర్ శక్తి కేంద్రం ఇంచార్జీలు, పాల్గొన్నారు.



# కాంగ్రెస్ రోడ్ షో అదరహో



రోడ్ షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న సుంకిని రాఘవేందర్‌రెడ్డి

**ఆమనగల్లు, జూన్ 30, ప్రభాతవార్త:** కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీలో చేరిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి శుక్రవారం భారీ రోడ్ షో నిర్వహించారు. వేల సంఖ్యలో తరలివచ్చిన జనం మధ్య ఆయన చేపట్టిన ర్యాలీ కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల, ఆమనగల్లు, వెల్దండ, కల్వకుర్తి మండలాల మీదుగా సాగింది. ఐక్యత ఫౌండేషన్ ద్వారా సమాజ సేవలు కొనసాగిస్తూ నియోజకవర్గంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి రాజకీయ రంగంలోకి ప్రవేశించి జూన్ చివరి వారంలో ఏఐసీసీ నేతల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో ఢిల్లీ నుండి విచ్చేసిన ఆయనకు నియోజకవర్గంలో స్వాగతం పలికేలా అభిమానులు, పార్టీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ రోడ్ షోకు ఏర్పాట్లు చేశారు. కడ్తాల, మైసిగండి, కోనాపూర్, మండల కేంద్రం నుండి ఆమనగల్లు, వెల్దండ, కొట్ర గేటు మీదుగా జాతీయ రహదారిపై పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు, తోరణాలు, భారీ కటౌట్లు ఏర్పాటు చేశారు. దీంతో జాతీయ రహదారిపై హస్తం సందడి కనిపించింది. కాగా నియోజకవర్గం సరిహద్దు మండలం కడ్తాలకు మధ్యాహ్నం చేరుకోగానే అభిమానులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. రహదారిపై ఉన్న ప్రతి గ్రామం వద్ద జనం గుమ్మికూడి రాఘవేందర్‌రెడ్డికి ఆత్మీయ స్వాగతం పలికారు. ఓపెన్ టాప్ జీప్ వాహనం నుండి ప్రజలకు అభివాదం తెలుపుతూ ర్యాలీని కొనసాగించారు. డప్పు చప్పుళ్ళు, బాణాసంచా పేలుళ్ళు, మహిళలు, పురుషులు, యువత, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. దారి పొడవున జెండాలు, వాహనాలకు కట్టిన కాంగ్రెస్ జెండాలు రెపరెపలాడుతూ కనిపించడంతో కేరింతలు కొడుతూ రోడ్ షో ఆకట్టుకున్నది. ఎక్కడ చూసిన జనం, భారీ సౌండ్‌ల మధ్య సుంకిని రాఘవేందర్‌రెడ్డి నిర్వహించిన భారీ రోడ్ షోతో ఎన్నికల వాతావరణాన్ని తలపించింది. గత కొంతకాలంగా కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఉనికి లేకుండా చప్పగా సాగిస్తున్న ప్రయాణంలో సుంకిని రాఘవేందర్‌రెడ్డి నిర్వహించిన రోడ్ షో కల్వకుర్తి పార్టీలో జవసత్వాలు నింపుతుందో వేచి చూడాలి.

# గ్రూప్-4 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**- ఫరూఖ్‌నగర్‌లో 19 పరీక్ష కేంద్రాలు**
**- హాజరు కానున్న 5892 మంది అభ్యర్థులు**



గ్రూప్ 4కు పరీక్షలకు సిద్ధమైన శ్రీనారాయణ స్కూల్.

**షాద్‌నగర్, జూన్ 30, (ప్రభాతవార్త) :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్, ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి నిర్వహించే గ్రూప్ 4 పరీక్షలకు ఫరూఖ్‌నగర్ మండలంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయడం జరిగిందని శుక్రవారం ఫరూఖ్‌నగర్ తహసీల్దార్ గోపాల్ తెలిపారు. మండలంలో మొత్తం 19 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 5892 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు, విద్యాసంస్థలో మొత్తం 19 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. మండలంలో నిర్వహించే గ్రూప్ 4 పరీక్షలకు ఏర్పాటు చేసే పరీక్ష కేంద్రాల్లో అన్ని శాఖల సహకారంతో తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పేపర్ 1, మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు పేపర్ 2 పరీక్ష ఉంటాయని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, అదేవిధంగా పరీక్ష సమయంలో పట్టణంలోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని నిర్వహకులకు తెలపడం జరిగిందని అన్నారు. పరీక్షల నిర్వహణ కోసం ప్రత్యేకాధికారులను నియమించామని, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలనీ ఆశ, ఏఎన్ఎంలు అందుబాటులో ఉంటారని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారని ఆయన వివరించారు. పరీక్షలకు హాజరైన అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, లేటుగా వచ్చే అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించడం జరగదని ఆయన తెలిపారు.

## ఈ బంధం ఇలా విడి పోతుందనుకోలేదు

**-సాయిచంద్ మృతిపై కోర్న నర్సింలు దిగ్ర్బాంతి**
**-కడదాక అంత్యక్రియలో పాల్గొన్న వైనం**



నర్సింలు కుటుంబ సభ్యులతో సాయిచంద్

**నందిగామ జూన్ 30,ప్రభాతవార్త :** తమ అనుబంధం ఇంత కూర్రంగా విడిపోతుందని అనుకోలేదని నందిగామ బిఆర్ఎస్ యువ నాయకుడు ,అంబేద్కర్ సంఘం సలహదారుడు కోర్న నర్సింలు ,ప్రముఖగాయకుడు సాయిచంద్ మృతిపై తీవ్ర దుఖంతో దిగ్భాంతి వ్యక్తం చేశారు. తన పాటలతో సబికులను రంజింప చేసిన సాయిచంద్ గుండే పోటుతో మృతి చెందారన్న సమాచారం తెలిసిన నర్సింలు హుటాహుటిన హైదరాబాద్ కేర్ ఆసుపత్రికి తరలివెళ్లారు. ఆసుపత్రిలో సాయిచంద్ భౌతికకాయాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన స్వగ్రామమైన నాగర్‌కర్నూల్ జిల్లా కారుకొండ గ్రామానికి వేళ్లే సమయంలో మార్గమధ్యలో నందిగామ వద్ద కారు నిలిపి నర్సింలుతో మాట్లాడి వెళ్లేవారు. ఒక్కొక సారి తన కారును నర్సింలుకు అప్పగించి మిత్రుల కారులో వేళ్లేవారు. ఇటివలే సాయిచంద్ సూచన మేరకు 500మంది కిపైగా ఆయన అనుచరులు, పార్టీ కార్యకర్తలకు నర్సింలు బోజనం ఏర్పాట్లు చేసి ఆయన చేత ప్రశంసలు పొందారు. ఇటివలనే నర్సింలు తన కుమారుడి బర్త్ డేను సాయిచంద్ ఇంట్లో కుటుంబీకులతో జరుపుకున్నట్లు గగ్గద స్వరంతో చెప్పారు. సాయిచంద్ మరణం తనకు వ్యక్తిగతంగానే కాక తెలంగాణ రాష్టానికి తీవ్ర నష్టమన్నారు. వయస్సులో చిన్న వాడైన తనదైన సహజమైన పద్ధతులతో ప్రత్యేకమైన శైలితో ప్రజాసేవకు అంకితమై అందరిని అన్నా అని నోరార పిలిచే అందరి చేత చందన్న అని పిలిపించుకున్న సాయిచంద్ ఆకాల మరణం తెలంగాణ ప్రజలకు నష్టమన్నారు. దళిత పేదల కోసం అణగారిన ప్రజల కోసం సాయిచంద్ చేసిన సేవల పట్ల జనం జీర్ణియించుకోలేకపోతున్నారని, ఆ మహనీయుని కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. తన అభిమాన నేత అంత్యక్రియలు పూరైయ్యే వరకు అక్కడే ఉన్నట్లు చెప్పారు.

# శ్రీరామాంజనేయ సమాఖ్య భవనంలో చోరీ



పరిశీలిస్తున్న క్లూస్ టీం

**షాబాద్, జూన్ 30, ప్రభాతవార్త :** షాద్‌నగర్-కంది జాతీయ రహదారికి దగ్గరలో ఉన్న శ్రీరామాంజనేయ సమాఖ్య భవనంలో గోడను కూల్చీ దొంగలు లోపలికి ప్రవేశించిన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ గురువయ్యగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.... గురువారం రాత్రి షాబాద్లఓని శ్రీరామాంజనేయ సమాఖ్య భవనంలో పనిచేసే సిబ్బంది రాత్రి ఆరున్నర గంటలకు విధులు ముగించుకుని ఇంటికి వెళ్లిపోయారు. శుక్రవారం ఉదయం ఎప్పటిలాగే ఆఫీసు తెరిచేందుకు సిబ్బంది రవీందర్‌గౌడ్ భవనానికి వెళ్లగా అక్కడ ఉన్న సీసీ కెమెరాలు ధ్వంసం అయ్యి కనిపించాయి. అనుమానంతో లోపలికి వెళ్లి చూడగా వెనకాల వైపు కిటీకి గోడను పగులగొట్టి కిటికినీ తొలగించి ఉండడం చూశాడు. దీంతో అప్రమత్తమైన ఆఫీసులో దొంగలు పడ్డ విషయాన్ని పోలీసులకు తెలియజేశాడు. దీంతో అక్కడకు చేరుకున్న పోలీసులు, భవనం వెనకాల కార్యాలయం లాకర్‌ను పగలగొట్టి పడేసినట్లు గమనించారు. దొంగలు ఆఫీసులో బీరువాలన్నింటిని పగులగొట్టినా వారికి ఒక్క రూపాయి కూడా లభించలేదు. దీంతో అక్కడ సీసీ కెమెరాను ధ్వంసం చేసి, 3కెమెరాలు, డివిఆర్ బాక్సుల వెంట తీసు కుని వెళ్లారు. క్లూస్‌టీం, ఫింగర్ టీం వచ్చి నమూనాలను పరిశీలించారు. సమా ఖ్య సీఈవో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**శ్రీరామాంజనేయ సమాఖ్య భవనంలో ఇది మూడవసారి....**

గతంలో కూడా రెండుసార్లు ఈ భవనంలోకి దొంగల ప్రవేశించి, చోరీ చేసేందుకు యత్నించారు. అప్పుడు ప్రయత్నాల్లో వారికి లోపలికి ప్రవేశించేందుకు వీలుకాకపోవడంతో తిరిగి వెళ్లిపోయారు. రెండుసార్లు పోలీసులకు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోకపోవడంతోనే మూడోసారి చోరి జరిగిందని సమాఖ్య సిబ్బంది తెలిపారు. ఈ చోరీ యత్నంలో దొంగలు గోడలను పగలగొట్టడం, సీసీ కెమెరాలను ధ్వంసం చేయడం చూస్తే దొంగతనాల్లో ఆరితేరిన వారి పనేనన స్థానికులు అనుమానిస్తున్నారు. జాతీయ రహదారికి పక్కనే ఇలా చోరీ జరిగితే, గస్తీలో తిరిగే పోలీసులు ఏం చేస్తున్నారని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. రాత్రి సమయాల్లో పోలీసులు గస్తీ ఏర్పాటు చేయాలని గ్రామస్థులు తెలిపారు.

## బిజెపి ముమ్మరంగా ఇంటింటి ప్రచారం



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

**షాద్‌నగర్, జూన్ 30, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ నియోజకవర్గంలోని బీజేపీ పార్టీ నాయకులు మోడీ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఆ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో, మరో సీనియర్ నాయకుడు అందెబాబయ్య ఆధ్వర్యంలో చించోడ్ గ్రామంలో, అదేవిధంగా పాలమూరు చారిటబుల్ ఛైర్మన్, బీజేపీ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో కొందుర్గు మండలంలో విస్తృతంగా మోడీ పాలనపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా నాయకులు స్థానికులకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, రాష్ట్రంలో కేసీఆర్ నియంత పాలనను సహితం తెలియజేస్తున్నారు. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, సుకన్య యోజన, పీఎం కిసాన్ యోజన, ఫెసల్ భీమా, పీఎం గరీబ్‌యోజన లాంటి ఎన్నో పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు తెలియకుండా చేస్తున్నారని వారు ఆరోపించారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ సీనియర్ నాయకులు వెంకటేష్‌గుప్త, ఇసునాథ్ శ్రీనివాస్, దోడల వెంకటేష్, ఎన్కోనోళ్ల వెంకటేష్, నరేష్,, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**-మేడ్చల్ జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి**

**మేడ్చల్, జూన్ 30. ప్రభాతవార్త :** సిఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరమని జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు విజయనందరెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామానికి చెందిన యాదగిరికి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ 50 వేల చెక్కును శుక్రవారం గ్రామంలో వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలను ఆదుకునే విదంగా తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంక్షేమ పథకాలను అందిస్తూ ముందుకు సాగుతున్నదని, అందులో భాగంగా అమలవుతున్న సిఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు ఎంతో ఉపయోగకరంగా మారిందని అన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సింగ్, ఎంపిటిసి ప్రకాష్, వార్డు సభ్యులు యాదయ్య గౌడ్, రాములు, కో ఆప్షన్ సభ్యుడు అమర్‌నాథ్, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లబ్దిదారుడికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న జడ్పిటిసి శైలజ, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు విజయనందరెడ్డి

## వెల్జాల్‌ను మండల కేంద్రంగా ప్రకటించండి

**-జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన గ్రామస్థులు**



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**తలకొండపల్లి జూన్30, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానినన మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఆశ్వర్యంలో శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. వెల్జాల్ గ్రామం తలకొండపల్లి మండల కేంద్రానికి 12 కిలోమీటర్ల దూరంలో ఉందని వెల్జాల్ గ్రామానికి సమీపంలో అనేక గ్రామాలు ఉన్నాయని, వెల్జాల్ గతంలో పూర్వ పోలీస్ స్టేషన్ ఉండేదని వారు తెలిపారు. వెల్జాల్ గ్రామానికి అతి దగ్గరలో చెన్నంపల్లి ,ఇస్రాయిపల్లి, వెంకటాపూర్, వెంకటాపూర్ తండా, అంతారం, జూలపల్లి ,చంద్రధన ,సంగాయపల్లి, మెదక్‌పల్లి, చౌదర్‌పల్లి, మాదాయిపల్లి, గ్రామాలతో పాటు గట్టుఇప్పలపల్లి ,వెంకట్రావుపేట్ గ్రామాలకు సైతం మండలం ఏర్పాటుకు అనుకూలంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మూజిబుర్ రెహమాన్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస మూరినత, నరేందర్ గౌడ్, విష్ణువర్ధన్, బుచ్చయ్య, వెంకటరెడ్డి, అశోక్ గుప్తా, విజయ్ గుప్తా, శ్రీరామ్, పెంటయ్య గౌడ్, బోయ నర్సింహ, దస్తగిరి, గోవర్దన్ గౌడ్, రాజు, యాదగిరి ,శేఖర్, మోహన్, నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## మోడీ సంస్కరణల పాలనలో దేశం పురోగతి



విఠాయిపల్లిలో బీజేపీ ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు

**ఆమనగల్లు, జూన్30, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేపడుతున్న సంస్కరణలు దేశ పురోగతికి ఎంతగానో దోహదపడుతున్నాయని బీజేపీ కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ అన్నారు. గడిచిన 9ఏళ్ళ పాలనలో మోడీ ప్రభుత్వం ఎన్నో సాహసోపేతమైన సంస్కరణలు చేపట్టి ఆర్థికంగా దేశాన్నీ నిలబెట్టడమే కాకుండా విశ్వవ్యాప్తంగా భారతదేశం కీర్తి ప్రతిష్టతలను పెంపొందించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ కృషి ఫలితంగా భారత దేశం ప్రపంచంలోనే బలమైన 5వ ఆర్థిక దేశంగా ఖ్యాతి గడించిందన్నారు. శుక్రవారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి గ్రామంలో గడప గడపకు బీజేపి కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్యక్రమానికి తమిళనాడుకు చెందిన మండల శక్తి కేంద్ర ఇంచార్జీ మదన్ ముఖ్య అతిథిగా హాజరైనారు. అనంతరం ప్రతి ఇంటికీ తిరిగి మోడీ పాలనను వివరించారు. కార్యక్రమంలో అనంతరం మోడీ పాలనపై కొనియాడారు. బీజేపీ ప్రభుత్వంతోనే గ్రామాలాభివృద్ధి సాధ్యమని వారు అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సుజాతరాములు, బన్నె నర్సింహ్మా, మంచుకొండ జగదీశ్, మాజీ ఉపసర్పంచ్ ఎండపల్లి వెంకట్‌రెడ్డి, గన్యనాయక్, కోంటి, జంగాచారి, సత్యం, కోగురు లక్ష్మారెడ్డి, అంజయ్య, బన్నె జంగయ్య, గుత్తి శివలింగం, రమేశ్, కూర శ్రీను, సభావట్ లక్ష్మణ్, రమేశ్, మోహన్, యాదిరెడ్డి, మల్లేశ్, మహేశ్, వీరేశ్, నరేందర్, మీసాల మల్లేశ్ తదితరులు ఉన్నారు.

## మేరు కమ్యూనిటీహాల్ నిర్మించండి

**- ఎమ్మెల్యే కాలే యాదయ్యకు వినతి**



శంకర్‌పల్లి పట్టణంలో మేరు కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరుతూ చేవెళ్ల శాసనసభ్యుడు కాలే యాదయ్యకు వినతిపత్రం సమర్పించిన మేరు సేవా సమితి ప్రతినిధులు

**శంకర్‌పల్లి, జూన్ 30 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి పట్టణంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరించాలని చేవెళ్ల శాసనసభ్యుడు కాలే యాదయ్యను మేరు సేవా సమితి ప్రతినిధులు కోరారు. ఈ మేరకు శంకర్‌పల్లి మున్సిపల్ ఛైర్‌పర్సన్ శాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్‌తో కూడిన పలువురు మేరు సేవా సమితి ప్రతినిధులు ఎమ్మెల్యేను శుక్రవారం ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం స్వీకరించిన ఎమ్మెల్యే స్పందిస్తూ తప్పకుండా తన వంతు కృషి చేస్తానని తెలిపారని మేరు సేవా సమితి ప్రతినిధులు చెప్పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మున్సిపల్ వైస్ చైర్మన్ భానుర్ వెంకట్‌రెడ్డి, జిల్లా మేరు మాజీ అధ్యక్షుడు శిలామకోటి రవికుమార్ మేరు, శంకర్‌పల్లి మండల అధ్యక్షుడు శిలాంకోటి పాండు మేరు, టౌన్ అధ్యక్షుడు నాగులపల్లి సంతోష్‌కుమార్ మేరు, శంకర్‌పల్లి మేరు కమ్యూనిటీ సభ్యులు శంకరదశమయ్య పాల్గొన్నారు.

## గ్రామీణ స్థాయిలో బలోపేతం అవుతున్న కాంగ్రెస్ పార్టీ



నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేస్తున్న నాయకులు.

**షాద్‌నగర్, జూన్ 30, (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండల పరిధిలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామ కమిటీలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని ఆ పార్టీ సీనియర్ నాయకుడు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని కొండన్నగూడ గ్రామంలో ఎస్సీ, బీసీ సెల్ కమటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ బీసీ సెల్ అధ్యక్షుడిగా కుమ్మరి చెన్నయన్య, వర్కింగ్ ప్రసిడెంట్‌గా ఆర్ల కృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా తోట పెద్ద రాంచంద్రయ్య,, పాలకూర శంకరయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శిగా యాదగిరి, ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షుడిగా రవీందర్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా రమేష్, ఉపాధ్యక్షులుగా దుర్గయ్య, ప్రధాన కార్యదర్శిగా నర్సింహులు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక అయిన కమిటీ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మాంచారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు బసప్ప, సాయిలు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సక్రునాయక్, గ్రామ మాజీ ఎంపీటీసీ సురేష్‌గౌడ్, సి.కృష్ణయ్య, అంజయ్య, కావాలి రాములు, తోట లక్ష్మయ్య, కుమ్మరి లక్ష్మయ్య, ఎలికట్ట మాజీ ఎంపీటీసీ శివ, పి. నరసింహ, మల్లారెడ్డి, కావాలి రాజు, కుమ్మరి బాల్‌రాజ్, పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కడ్తాల్, జూన్ 30 ప్రభాతవార్త :** మండలంలోని ఎక్వాయిపల్లి గ్రామ టిఆర్ఎస్ నాయకులు నర్సింహారెడ్డి మాతృమూర్తి రుకునమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీటిసి దశరథ్‌నాయక్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యక్షులు వీరయ్య, మండలపార్టీ పరమేష్, మాడుగుల రైతు అధ్యక్షులు రవితేజ, ఎంపిటిసి లచ్చిరాం నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులలో నైపుణ్యం పెరుగుదల

**-జన్ సాహస్ స్వచ్ఛంద సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్**



**పరిగి జూన్30,ప్రభాతవార్త :** భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ తరగతుల వల్ల కార్మికులకు నైపుణ్యం పెరుగుతుందని జన్ సాహస్ స్వచ్ఛంద సంస్థ వికారాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్ పేర్కొన్నారు.పరిగి మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో జన్ సాహస్ సంస్థ ఆధ్వర్యంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (న్యాక్) వారిచే నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను హాజరై శిక్షణ పొందుతున్న భవన నిర్మాణ కార్మికులకు ట్రైనింగ్ ఇంచార్జ్ ప్రసాద్ గారితో కలిసి ట్రైనింగ్ కిట్స్ (హెల్మెంట్ ,బ్యాగ్,టి షర్ట్,నోట్ బుక్,పెన్ )పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి కార్మికుడికి నైపుణ్యత శిక్షణ అవసరం అని అన్నారు.శిక్షణ మీ గ్రామంలోనే నిర్వహిస్తున్నారని కాబట్టి గైర్హాజరు కాకుండా 15 రోజులు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.శిక్షణతో ఏవైనా సందేహాలు ఉన్నా ట్రైనర్స్ వారిని అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు.శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు కూడా ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ట్రైనింగ్ ఫ్యాకల్టీ యాదగిరి,రాజయ్య,ఉప సర్పంచ్,నాగేష్,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మధురనగర్‌లో జూలై9న బోనాలు

**-మరుసటి రోజు తొట్టెల ఊరేగింపు**



సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ కమిటీ సభ్యులు

**శంషాబాద్ జూన్30,ప్రభాతవార్త :** తెలంగాణ సంప్రదాయం ప్రకారం అంగరంగ వైభవంగా జరుపుకునే బోనాల ఉత్సవాలను మధురనగర్ కాలనీలో ఈనెల 9వ తేదిన నిర్వహించాలని ఉత్సవ కమిటీ నిర్ణయించినట్లు ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు.పోచమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు చలివేంద్రి శ్రీకాంత్ రెడ్డి,చేవెళ్ల ప్రసాద్,తోట రాములు ముదిరాజ్,ముద్దం మల్లారెడ్డి తెలిపారు.ఉత్సవాలకు హాజరయ్యే భక్తుల సౌకర్యార్థం భారీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.మరుసటి రోజు తొట్టెల ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని భక్తులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. సంప్రదాయబద్ధమైన బోనాల పండుగ ఉత్సవాలలో ప్రజలందరూ భారీగా పాల్గొని,అమ్మవారి కరుణాకటాక్షలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సంతోష్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,జెల్లపల్లి శ్రీనివాస్,గోటూరి పవన్ గౌడ్,మునుగాల రాజిరెడ్డి,ఈదుల నర్సింహా గౌడ్,జైహింద్ రెడ్డి,విజయ భాస్కర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,మాదిరెడ్డి,సురేందర్ రెడ్డి,అశోక్ గౌడ్,శ్రీశైలం ,గుంటి రవి,తోట విట్టల్ ముదిరాజ్,గోపాల్ రెడ్డి, హరినాథ్,ముత్యాల వీరేషం,బూడిది రమేష్,గొంగల్ల రవి,జనార్ధన్,సుదర్శన్ రెడ్డి,శరత్,దామోదర్ రెడ్డి,తోట యాదగిరి, రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బిజెపి కార్యక్రమం



**చౌడాపూర్ జూన్30,ప్రభాతవార్త :** మహాజన్ సంపర్గ్ అభియాన్‌లో భాగంగా మండల పరిధిలోని కొత్తపల్లి,మరికల్ గ్రామాలలో ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు బందయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. మేరా భూత్ సబ్సే ముజ్బత్ కార్యక్రమంలో భాగంగా శక్తి కేంద్రం ఇన్‌చార్జీ బూత్ అధ్యక్షులతో సమావేశాన్ని నిర్వహించి కార్యచరణను రూపొందించారు.ముఖ్యఅతిథిగా తమిళనాడు నుండి వచ్చిన విస్తారక్ కోయంబత్తూర్ బిజెపి జిల్లా కార్యదర్శి విటి అరసు హాజరయ్యారు.నరేంద్ర మోడీ 9 సంవత్సరాల పరిపాలనలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ,దేశ అభివృద్ధిని ప్రజలకు వివరించారు.ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ యోజన పథకం వంటి అనేక పథకాల పట్ల ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి శ్రీనివాసులు,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్,జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లికార్జున్ ,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మాసయ్య,శక్తి కేంద్ర ఇన్‌చార్జీ కృష్ణాజి,వేణు,మల్లేశం,ఆంజనేయులు,అశోక్,యువ నాయకులు ,పటేల్,శివప్రసాద్,రమేష్,భీమయ్య,రఘు,శ్రీను,పాల్గొన్నారు.

## బీసి నాయకుల పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న అధికార పార్టీ వర్గం



మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్‌ను సత్కరిస్తున్న ఈశ్వర్

**మర్పల్లి జూన్ 30ప్రభాతవార్త:** వికారాబాద్ నియోజకవర్గంలోని స్థానిక అధికార పార్టీ నాయకులు బీసీ నాయకులపై అధికారులతో పోలీసులతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని బీసీ విద్యార్థి సంఘం జాతీయ కన్వీనర్ ఈశ్వర్ ఆరోపించారు శుక్రవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో మర్పల్లి మండలంలోని గుండ్లామర్పల్లి గ్రామానికి చెందిన ఓ కుటుంబం పై కక్ష సాదింపు చర్యకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు.కక్షసాదింపు చర్యలకు పాల్పడుతున్నా నాయకులను ఓడించెందుకు సిద్దంగా ఉన్నారని త్వరలోనే అన్ని మండలాలు తిరిగి బీసీలను మెలుకోలపుతాంఅని ఆయన అన్నారు.ఇప్పటికే కాంగ్రెస్ పార్టీల్లో చేరికలు ప్రారంభం ఆయ్యాయని వారు అన్నారు.

### నేడు గ్రామపంచాయతీ భవనంకు భూమిపూజ

**-పాల్గొనున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**

**బొంరాస్‌పేట్,జూన్30,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి శనివారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వ్యక్తిగత సహాయకులు శ్రీనివాస్ తెలిపారు. మధ్యాహ్నం3గంటలకు మండల పరిధిలోని మూడుమామిళ్ళ తండాలో 20లక్షలతో నిర్మించనున్న నూతన గ్రామపంచాయతీ భవనంకు భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొనడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు హజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# చదువుతోనే సామాజిక ఆర్థిక అసమానతలకు చెక్ : మంత్రి సబితారెడ్డి

**-కెసిఆర్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట**
**-కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు**



నేదునూరు ప్రభుత్వ పాఠశాలల్లో ఎడబ్లుఎస్ వారి సౌజన్యంతో కల్పించిన మౌళికసదుపాయాలను విద్యార్థులకు అందించిన మంత్రి

**కందుకూరు, జూన్ 30, ప్రభాతవార్త:** చదువుద్వారానే ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధ్యమని నమ్మిన అమేజాన్ వెబ్ సర్వీసెస్ (ఎడబ్లుఎస్) విద్యా రంగంలో అందిస్తున్న సహకారం మరువలేనిదని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. నేదునూరు అదర్శ పాఠశాల మరియు ఉన్నతపాఠశాలల అధునిక వసతులతో పునరుద్దరణ పనులు చేపట్టి పాఠశాలలో మౌళికవసతులు కల్పించడం, సైన్స్ అండ్ టెక్నాలజీ లర్నింగ్ కేంద్రం ఏరాపటు సప్లిమెంటరీ పోషకాల పంపినీ కార్యక్రమాలు అమలు చేస్తు పిల్లల్లో ఆరోగ్యవంతమైన అనందకరమైన వాతారణం కల్పించే కార్యక్రమాలను చేపటడం జరుగుతుంది. అందులో బాగగంగా ఎడబ్లుఎస్ అద్వర్యంలో నేదునూరు ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేసిన కార్యక్రమాలను సంస్థ ప్రతినిదులు, జెడ్పిచేర్పర్సన్ డా అనితాహరినాద్ రెడ్డి తో కలిసి ప్రారంబించారు. ఈ సందర్బంగా స్తానిక సర్పంచ్ కె రామక్రిష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విధ్యార్థులను, వారి తల్లి తంద్రులను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తరువాత సిఎం కేసిఆర్ నాయకత్వంలో రాష్ట్ర నప్రభుత్వం 9 సంవత్సరాల కాలంలో విధ్యాభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. మన ఊరు మనబడి, మనబస్తి మనబడి కార్యక్రమం కింద ప్రభుత్వం పాఠశాలలను 12 రకాల సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దడం జరిగిదన్నారు. అందులో బాగంగానే నేదునూరు పాఠశాలలను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. దానికి తోడు ఎడ్లుఎస్ వారి సహకారం తోడైందన్నారు. దానిద్వారా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నిలుస్తున్నాయన్నారు. కెసిఆర్ ప్రభుత్వ పాలనలో 1000 గురుకులాలు, 1000 జూనియక్ కాలేజీలు, 90 డిగ్రీ కాలేజీలు, పిజి కాలేజీలు, ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇది చరిత్ర అని ఉన్నత చదువులు చదవాలన్న కోరిక ఉన్న నిరుపేద విద్యార్థులకు ఈ గురుకులాలలో చదువుకునే అవకాశాలు ఏర్పడ్డాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదవు కునే విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం, నోటుపుస్తకాలు, పాఠ్య పుస్తకా లు, మధ్యాహ్న బోజనవసతి మౌళిక సదుపాయాలు నిశ్నాతులైన ఉపాధ్యా యులు, మౌళిక సదుపాయాల కల్పన ఏర్పాటు చేయడం వలన విద్యార్థులు ఇష్టంగా చదువుకునే అవకాశం కల్గిందన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ కార్యక్రమాల వలన విద్యార్థులు ఒక లక్ష్యాన్ని పెట్టుకుని చదువుకునే అవకాశం ఏర్పడిదని వారి మాటలలో అర్థమవుతుందన్నారు. ఎడబ్లుఎస్ వారి సహకారం అబినందనీయమని వారి సేవలు సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నతశిఖరాలు చేరుకుని సంస్థ నమ్మకాన్ని తల్లితండ్రుల నమ్మకిని ప్రభుత్వ నమ్మకాన్ని నిలపాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిదుల కోరిక మేరకు పాఠశాలకు రోడ్డు వసతి మంజూరి, చేయడం జరిగింది. ఈ సందర్బంగా జెడ్పి చేర్పర్సన్ అనితారెడ్డి మాట్లాడుతు చదువుద్వారా విశ్వాన్ని జయించవచ్చని చదువుకోవడానికి అవకాశాలు మెరుగుపడ్డాయన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు. పిల్లలను చదివించడం తల్లి తండ్రుల బాద్యతగా తీసుకోవాలన్నారు. ఈ రోజు పిల్లలకు సెల్‌ఫోన్ వ్యసనంగా మారిందని అది తగ్గించాలన్నారు, అధిశగా తల్లి తంద్రులు చొరవచూపాలన్నారు. సెల్‌ఫోన్ కొంతవరకే వినియోగించాల ని ఎక్కువ వినియోగిస్తే కళ్ళ సమస్యకన్నా మానిసిక సమస్య పెరిగి విపరీత పరిస్తితులు ఎదురవుతాయన్నారు. ఈ సందర్బంగా ఎడ్లుఎస్ ప్రతినిదులు మాట్లాడుతు తమ సస్థ ద్వారా పేదవిద్యార్థులకు సామాజిక అసమానతలు లేని నాన్యమైన విద్య అందించాలని పాఠశాలలో మెరుగైన వసతి సమకూర్చాలని పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ పరిస్తితులు మంచి పలితాలు ఇస్తున్నాయని విద్యార్థులలో మనోధైర్యం ఏర్పడుతుందని మంచి పలితాలు చూస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎడబ్లుఎస్ ప్రతినిదులు సాజి పికె, కరోలి యా రాబిన్స్సన్, అదిత్య చౌదరి, గాయత్రి ప్రసాద్, తోపాటు ఎసిపి అంజయ్య, డిఇఓ, ఎఇఓ, ఎంపిపి జ్యోతి, వైస్ఎంపిపి శమంతప్రభాకర్‌రెడ్డి, ఎఎంసి చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్,తో పాటు అయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, డైరెక్టర్‌లు, నాయకులు ప్రజలు హెచ్చెం వరలక్ష్మి, ప్రిన్సిపాల్ శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్బంగా ప్రజా గాయకుడు తెలంగాణ ఉద్యమ కెరటం సాయిచంద్ అకాల మరణం పట్ల మౌనం పాటించి నివాలులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు లాప్‌టాప్‌లను స్పోర్ట్‌కిట్‌లను పంపినీ చేశారు.

# చేవెళ్ల అభివృద్ధికి ఎన్ని నిధులైన మంజూరు చేస్తాం

**-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వెల్లడి**



చేవెళ్లలోని అంబేద్కర్ నగర్ కాలనీలో సిసి పనులను ప్రారంభిస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య,జడ్పిటిసి మాలతీ, ఎంపిపి విజయలక్ష్మి సర్పంచ్ శైలజ

**చేవెళ్ల, జూన్ 30, ప్రభాతవార్త** చేవెళ్ల గ్రామ అభివృద్ధికి ఎన్ని నిధులైన మంజూరు చేస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వెల్లడించారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ నుండి షాబాద్ చౌరస్తా వరకు 70లక్షల రూపాయలతో నిర్మించే సిసి రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ అంబేద్కర్ కాలనీకి సిసి రోడ్డు మంజూరు చేయాలని చేవెళ్ల జడ్పిటిసి మర్పల్లి మాలతీ పలు మార్లు విన్నవించడమే కాకుండా నిదులను మంజూరు చేయించేంత వరకు నాపై తీవ్రంగా వత్తిడి తీసుకు వచ్చారన్నారు. చేవెళ్లలోని సమస్యలను పరిష్కరిండమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రతి కాలనీలో సిసి రోడ్లు, మురుగు కాలువలు నిర్మించేందుకు ఎన్ని నిదులైన మంజూరు చేసేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. గ్రామాలల్లో రవాణా సౌకర్యం మెరుగుకు ప్రభుత్వ పాటుపడుతుందన్నారు.రైతులకు పెట్టుబడులకు రైతు బందు నిధులను కూడ వెయడం జరిగిదన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, జడ్పిటిసి మర్పల్లి మాలతీ,సర్పంచ్ బండారి శైలజ, ఎంపిటిసి గుండాల రాములు, మాజీ సర్పంచ్ బాల్‌రాజ్, మండల పార్టీ అద్యక్షుడు ప్రభాకర్,పట్టణ అద్యక్షుడు జూకన్నగారి జైపాల్‌రెడ్డి,మార్కెట్ కమిటి చైర్మన్ రంగారెడ్డి,ఉప సర్పంచ్ యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ టెకులపల్లి శ్రీనివాస్‌యాదవ్, మార్కుట్ కమిటి డైరెక్టర్ క్రిష్ణా, బిఆర్ఎస్ నాయకులు బండారి వెంకట్‌రెడ్డి,దేవర శ్రీధర్‌రెడ్డి, కనకమామిడి మల్లారెడ్డి,మల్గారి వెంకట్‌రెడ్డి, గుడిపల్లి శేఖర్‌రెడ్డి, బేగరి నర్సింలు, మంగళి యాదగిరి, రామప్రసాద్,రమి, బూర్ల మహేష్, కందాడ మానిక్యం, యాదయ్య,పొట్ట సాయన్న , జూకన్నగారి లక్ష్మారెడ్డి ,కొజ్జంకి దర్శన్, అశోక్, మర్పల్లి సాయికుమార్‌రెడ్డి, సిద్ది రాజు, సాయినాథ్‌రెడ్డి, మచ్చేందర్‌రెడ్డి,పోతురాజు ప్రవిణ్‌కుమార్, అనిల్‌కుమార్‌యాదవ్,అంజన్‌గౌడ్, వివేక్‌గౌడ్, పొట్ట దయాకర్,కటికె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలో ప్రవేశానికి మండల స్థాయిలో పోటీలు

**-మండల విద్యాధికారి చంద్రప్ప**

**కోట్‌పల్లి,జూన్ 30, ప్రభాతవార్త;** క్రీడా పాఠశాలలో ప్రవేశానికి మండల స్థాయిలో పోటీలు తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో ప్రవేశం పొందేందుకు నాలుగోవ తరగతి ఆసక్తి గల విద్యార్థులు హకీంపేట్,అదిలాబాద్,కరీంనగర్‌లో ప్రవేశాలకు మండల స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి చంద్రప్ప అన్నారు. శుక్రవారం నాడు అయన కోట్‌పల్లి మండల కేంద్రంలో అయన మాట్లాడారు. బాల బాలికలకు మండల స్థాయిలో ఎంపిక జరుగుతుందన్నారు. మండల స్థాయిలో ఎంపికైన వారు జిల్లా స్థాయిలో ఈనెల 9వ తేదీ ండి పదవ తేదీ 15,వరకు మధ్యలో జరుగుతుందన్నారు. స్థలము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోట్‌పల్లి 03.07.2023 నాడు బంట్వారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 04.07.2023,నాడు మండల కేంద్రలల్లో జరుగుతుందన్నారు. పూర్తి వివరాల కోసం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల ు సంప్రదించాలన్నారు. మండల స్థాయిలో ఎంపికైన వారు జిల్లా స్థాయిలో 13.07.2023 నాడు 14.07.2023 తేదీల్లో ఉంటుందన్నారు. ఎంపికైన వారు రాష్ట్ర స్థాయిలో 28.07.2023 నుంచి 29.07.202 వరకు తేదీల్లో ఎంపిక కావాల్సి ఉంటుందన్నారు. సంప్రదించవల్సిన ఫోన్ నెంబర్ వెంకట్రావు కోట్‌పల్లి 9849315184, బంట్వారం తెలంగాణ మోడల్ స్కూల్ స్వరూపను 8978958609 ,సంప్రదించాలని వారు పేర్కొన్నారు.

# తెలంగాణ జన గర్జన సభ ఏర్పాట్లపై సన్నాహక సమావేశం

**- పినపాక ఇంఛార్జీగా వీర్లపల్లి శంకర్ నియామకం**
**- జన గర్జన సభను విజయవంతం చేస్తామంటున్న వీర్లపల్లి శంకర్**



సన్నాహక సమావేశానికి హాజరైన వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, జూన్ 30, (ప్రభాతవార్త) :** కాంగ్రెస్ పార్టీ ఈనెల 2న ఖమ్మం పట్టణంలో నిర్వహించే తెలంగాణ జన గర్జన సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం జన గర్జన సభ ఏర్పాట్లపై ఖమ్మం జిల్లా డీసీసీ కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి షాద్‌నగర్ నియోజకర్గ ఇంఛార్జీ, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్ఠానం వీర్లపల్లి శంకర్‌కు పినపాక నియోజకవర్గ ఇంఛార్జీగా నియమించిందని ఆయన శుక్రవారం మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జూలై 2న నిర్వహించే సభ ను కనీవినీ ఎరుగని రీతిలో 7 నుంచి 8 లక్షల మందితో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. నేడు రాష్ట్రంలో , దేశంలో రాహుల్ గాంధీ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఖమ్మం సభను విజయవంతం చేసి అధికార బీఆర్ఎస్ పార్టీకి మింగుడు పడకుండా చేస్తామని అన్నారు. ఖమ్మం సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని, ఈ సభలోనే పొంగులేటి శ్రీనివాస్ తన అనుచర నాయకులు, కార్యకర్తలతో పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. పొంగులేటి చేరికతో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ఇక రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మరింత దూకుడు పెంచుతుందని, అధికారంలోకి రావడం తథ్యమని ఆయన అన్నారు. రాష్ట్ర అధిష్ఠానం తనకు పినపాక సమన్వయ కర్తగా బాధ్యతలు అప్పగించిందని, ఈ సభ విజయవంతం చేయడానికి తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని అన్నారు. పినపాక నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో సమన్వయంగా వ్యవహరిస్తు సభ విజయానికి కలిసికట్టుగా కృషి చేస్తామని అన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి సహితం అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సభకు హాజరవుతున్నారని ఆయన వివరించారు. అనంతరం జనగర్జన ప్రాంగాణాన్ని వీర్లపల్లి శంకర్, ముఖ్యనాయకులతో కలిసి పరిశీలించారు. ఖమ్మంలో జరిగిన సన్నహాక సమావేశానికి వీర్లపల్లి శంకర్‌తో పాటు, షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

**-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి గడ్డ ప్రసాద్**



కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు

**ధారూర్ జూన్30,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గురుదొడ్ల,పిసిఎం తండా బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు ,కార్యకర్తలు,శుక్రవారం మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ....రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి విజయభాస్కర్ రెడ్డి,మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు,మాజీ జడ్పిటిసి పట్లోళ్ల రాములు ,మాజీ ఎంపిటిసిలు చంద్రయ్య,రమేష్,కృష్ణ,మల్లారెడ్డి, కొండయ్య, వెంకటయ్య,సిద్దయ్య,అనిల్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి ఆదాయాన్ని పెంచాలి : ఈడి యాదగిరి



పదవి విరమణ పొందిన డిపో మేనేజర్‌ను సన్మానిస్తున్న అధికారులు

**బోడుప్పల్, జూన్ 30 (ప్రభాతవార్త) :** ఆర్టీసి ఆదాయాన్ని పెంచి సంస్థను పటిష్టపరుచడంలో ఉద్యోగులందరూ భాగస్వాములు కావాలని ఆర్టీసి గ్రేటర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇ.యాదగిరి అన్నారు. శుక్రవారం చెంగిచెర్ల బస్‌డిపోలో ఉద్యోగులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒఆర్, ఈపికె, కెఎంపిఎల్ అధికంగా తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా చెంగిచెర్ల డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న మాణిక్యమ్మ ఒక్కరోజులో 50 టిఎవైఎల్ టికెట్లు అమ్మడంతో ఆమెను సన్మాణించారు. సంస్థ అభివృద్ధి కోసం పనిచేసి ఈ రోజు పదవి విరమణ పొందిన చెంగిచెర్ల ఆర్టీసి డిపో మేనేజర్ ఎస్ ఈసును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో ఉచిత విద్య అందించాలి

**-డీఈఓకు వినతిపత్రం ఇచ్చిన టీయూడబ్ల్యూజే-ఐజేయు నాయకులు**



డీఈఓకు వినతిపత్రం ఇస్తున్న టీయూడబ్ల్యూజే-ఐజేయూ నాయకులు

**వికారాబాద్,జూన్ 30, ప్రభాతవార్త:** జిల్లాలో పనిచేసే జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య ు అభ్యసించే విధంగా చర్యలు తీసుకోవాలని శుక్రవారం టియుడబ్ల్యూజె-ఐజేయు డీఈఓ. రేణుకాదేవికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్ మాట్లాడుతూ, గత సంవత్సరం జిల్లాలో ఉన్న ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి జర్నలిస్టుల పిల్లలకు పాఠశాల ఫీజులో రాయితీ ఇవ్వాలని ఆదేశించిన కొన్ని పాఠశాలలు యాజమాన్యాలు రాయితీ ఇవ్వకుండా పూర్తిస్థాయిలో ఫీజులు వసూలు చేశారని చెప్పారు. దీంతో జర్నలిస్టుల పిల్లలకు రాయితీ ఇవ్వాలని ఇతర జిల్లాల మాదిరిగా సర్క్యులర్ జారీ చేయాలని, డీఈఓ కు ఇచ్చిన వినతిపత్రంలో కోరినట్లు ఆయన తెలిపారు. ఈ విషయమై జిల్లా విద్యాధికారిని త్వరలో తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పి.వెంకటరమణ, జిల్లా నాయకులు పి.చుక్కయ్య, సమ్మని రవీందర్, నియోజకవర్గ కోశాధికారి పి.అశోక్, నాయకులు ప్రమోద్, వెంకట్, నాగిరెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారం గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించిన సునీత మహేందర్‌రెడ్డి



జిన్నారం గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలిస్తున్న వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ సునీత మహేందర్‌రెడ్డి

**కోట్‌పల్లి,జూన్ 30, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధిలోని జిన్నారం గ్రామంలో శుక్రవారం నాడు ూతన గ్రామ పంచాయతీ భవనాన్ని వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ సునీతా మహేం దర్‌రెడ్డి పరిశీలించారు. కొత్త కార్యాలయంలో విధులు కొనసాగించాలని అమె సూచించారు. అనంతరం కంకణాలపల్లి గ్రామంలో సర్పంచ్ చంద్రకళ అత్తగారు నర్సమ్మ 12వ రోజు దిన ఖర్మకు హాజరై అమె నివాళులు అర్పించారు.అమె వెంట ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, జిన్నారం సర్పంచ్ వెంకటయ్య, కోట్‌పల్లి సర్పంచ్ నక్కల విజయలక్ష్మి, మోత్కుపల్లి సర్పంచ్ పి.పాండురంగారెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ గోద్దలి మల్లయ్య, బిఆర్ఎస్ నాయకులు మల్లేశం, నరేందర్‌రెడ్డి, శీ ినాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి నక్కర్త ఎస్సీ వెల్ఫేర్ బాలుర వసతి గృహాన్ని పునరుద్దరించాలి

**-జాయింట్ కలెక్టర్‌కు వినతి**

**యాచారం, జూన్ 30 ప్రభాతవార్త** మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్త గ్రామంలో గల సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని పునరుద్దరణ చేయాలని కోరుతూ శుక్రవారం మాజీ ఎంపిటిసి మోటె శ్రీశైలం ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. తిరుపతిరావుకు ఆయన ఛాంబర్‌లో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితం నిర్మించిన వసతి గృహం ద్వారా 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్నారన్నారు. కాలక్రమేణా వసతి గృహానికి విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. దీంతో నిర్వాహకులు వసతి గృహంపై ఉన్నతాధికారులకు విద్యార్థులు రావడం లేదని ఇచ్చిన సమాచారంతో పూర్తిగా బంద్ చేసినట్లు తెలిపారు. ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దిన ఘనత కలిగి మేడిపల్లి నక్కర్త ఎస్సీ బాలుర వసతి గృహంను తిరిగి పునరుద్దరిస్తే విద్యార్థుల సర్వతో ముఖాభివృద్దికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి వసతి గృహాన్ని పునరుద్దరిస్తే విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సంగెం మల్లేష్, మేకల నాగరాజు, గడ్డం శ్రీలక్ష్మికుమార్, కలకొండ లావణ్య అంజయ్య, దేంది కీర్తి మధుకర్‌రెడ్డి, జమ్మ మహేందర్, నల్లోల చంద్రయ్య, బన్నె జంగయ్య, తాండ్ర మహేష్, బేత జంగయ్య, ఆడాల శ్రీకాంత్, ఎరకలి సురేష్, ఆడాల భాస్కర్, ఆరేపల్లి పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.



జాయింట్ కలెక్టర్ తిరుపతిరావుకు వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎంపిటిసి మోటె శ్రీశైలం, నాయకులు

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఇంటింటి ప్రచారం

**దౌల్తాబాద్, జూన్ 30 ( ప్రభాతవార్త ):** బీజేపీ ఇంటింటి ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని గోకఫస్లాబాద్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై పార్టీ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమానికి తమిళనాడు రాష్ట్రానికి చెందిన బీజేపీ విస్తారక్ అరుణదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రధాని నరేంద్రమోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కూర వెంకటయ్య, బీజేపీ తాలూకా కన్వీనర్ కుంద్రు నర్సిములు, ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పోతుల బుగ్గప్ప, కూతని సత్యప్ప, వెంకటప్ప, కోస్గి సత్యప్ప, గోపాల్, మోనేశ్, రాములు, సాయప్ప, అశోక్, వెంకట్, సాయి, సైదల్లి తదితరులు పాల్గొన్నారు.



గోకఫస్లాబాద్‌లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు వివరిస్తున్న బీజేపీ నాయకులు